ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

## సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +




మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 43 | మంగళవారం 11 నవంబర్, 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

### త్వరలో రైతన్నలకు
## పిఎం కిసాన్

**పిఎం కిసాన్ నిధుల విడుదలపై స్పష్టత**
**జాబితానుంచి పేర్ల తొలగింపుపై క్లారిటీ**



**అమరావతి, నవంబర్ 10 :**
పీఎం కిసాన్ నిధుల విడుదల పై స్పష్టత వచ్చింది. 21వ విడత పీఎం కిసాన్ నిధుల జమ పైన కొంత కాలంగా రైతులు వేచి చూస్తున్నారు. పీఎం కిసాన్ నిధులతో పాటుగా ఏపీ ప్రభుత్వం అన్న దాత సుఖీభవ రెండో విడత నిధులను విడుదల చేయాల్సి ఉంది. కాగా, పీఎం కిసాన్ అర్హుల జాబితా నుంచి పేర్లు (మిగతా 2లో)

### సికింద్రాబాద్ రైల్వేస్టేషన్
## ఆధునీకరణ

**రూ.715 కోట్లతో ఆధునికీకరణ పనులు**
**పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్, నవంబర్ 10 :**
శంషాబాద్ విమానాశ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా (మిగతా 2లో)




# అర్హులందరికీ ఇల్లు

- అర్హుల జాబితాను రూపొందించాలి
- జాబితా బాధ్యత మంత్రులు, ఎమ్మెల్యేలదే...
- లక్షకోట్ల పెట్టుబడులకు ఆమోదం..
- మొంథా సమయంలో మంత్రుల పనితీరుపై హర్షణీయం
- క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం..
- కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు కేంద్రంగా రాష్ట్రం..
- విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటుకు ఆమోదం..
- పలు పారిశ్రామిక సంస్థలకు భూ కేటాయింపులు...
- సిఎం చంద్రబాబునాయుడు..

**అమరావతి, నవంబర్ 10 :**
రాష్ట్రంలోని పేదలందరికీ గృహ సదుపాయం కల్పించే విషయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. నివాస స్థలం లేని వారందరి అర్హుల జాబితా రూపొందించి అందరికీ హౌస్ సైట్స్ దక్కేలా చూడాలన్నారు. సంవత్సరంలోగా నివాస స్థలం లేని వారికి లబ్ది చేకూరేలా ప్రభుత్వ చర్యలు ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేసే మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే విషయంలో మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు కూడా బాధ్యత తీసుకునేలా ఇన్చార్జ్ మంత్రులు చొరవ చూపాలని సీఎం దిశానిర్దేశర చేశారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం విషయంలో జాప్యం తగదని అన్నారు. త్వరితగతిన సమస్యల పరిష్కారానికి సరైన విధానం రూపొందించాలని సూచించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సోమవారం మంత్రివర్గ సమావే శంలో పలు అంశాలపై మంత్రులతో సుధీర్ఘంగా చర్చలు జరిపారు సీఎం చంద్రబాబు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై మంత్రులకు దిశానిర్దేశర చేశారు. వైజాగ్ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ద్వారా యువతకు మనం ఏం చేస్తున్నామో తెలియ జేయాలని సీఎం చంద్రబాబు అన్నారు. పాఠశాలల్లో వాళ్లకు ఎవరికైన ఆసక్తి ఉంటే వాళ్ళు ఈ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ చూసే విధంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకోసం మంత్రులు పనిచేయాలన్నారు. పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ఉప రాష్ట్రపతి వస్తున్నారని.. పుట్టపర్తిని ఆధ్యాత్మిక కేంద్రంగా చేయాలని సూచించారు. ఈ సమ్మిట్‌కు ప్రెసిడెంట్, ప్రధాని, వైస్ ప్రెసిడెంట్, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, చాలామంది వస్తున్నారని చెప్పారు. కూటమి ఎమ్మెల్యేలు ఎవరైనా తప్పు చేస్తుంటే.. ఇన్‌చార్జి మంత్రులు జోక్యం చేసుకుని (మిగతా 2లో)

## అస్తమించిన మనిషి అందెశ్రీ

- తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక...
- అస్వస్థతతో సోమవారం ఉదయం కన్నుమూత...
- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం...
- తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ..జయహే తెలంగాణ...
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు...
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం....




**హైదరాబాద్, నవంబర్ 10 :**
మనిషిన్నవాడు అస్తమించాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. (మిగతా 2లో)

## యూపీ స్కూళ్లలో వందేమాతరం తప్పనిసరి

**పిల్లలకు దేశభక్తి అలవాటు చేయాలన్న యోగి**

## ఢిల్లీలో భారీ పేలుడు

**ఎర్రకోట మెట్రోస్టేషన్ సమీపంలో కారులో పేలుడు..**
**10 మంది మృత్యువాత.. ఛిద్రమైన మృత దేహాలు..**
**30 మందికి పైగా గాయాలు..రంగంలోకి ఢిల్లీ పోలీస్..**
**200ల మీటర్ల దూరం వరకూ పేలుడు ప్రభావం..**



**న్యూ ఢిల్లీ, నవంబర్ 10 :**
దేశ రాజధాని ఢిల్లీ ఒక్కసారిగా భారీ పేలుడుతో ఉలిక్కిపడింది. నగరంలో అకస్మాత్తుగా నెలకొన్న ఈ హైటెన్షన్ వాతావరణం పౌరులను భయాందోళనలకు గురిచేసింది. సోమవారం సాయంత్రం 6.45 గంటల సమయంలో, చారిత్రక ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో నిలిపి ఉంచిన ఒక కారులో పేలుడు సంభవించింది. బ్లాస్ట్ తీవ్రతకు ఆ చుట్టుపక్కల నిలిపి ఉంచిన ఐదు కార్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి, మంటలు చుట్టుపక్కలకూ వ్యాపించాయి. తాజా అప్‌డేట్‌ల ప్రకారం.. 10 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. పేలుడు ధాటికి తీవ్రంగా గాయపడిన పలువురిని హుటాహుటిన ఎల్ఎన్‌జేపీ ఆస్పత్రికి (మిగతా 2లో)

## భారీగా ఆయుధాలు స్వాధీనం

**ఢిల్లీ సమీపంలో భారీగా ఆయుధాల స్వాధీనం**
**2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాల స్వాధీనం**
**హర్యానాతో కలసి కాశ్మీర్ పోలీసుల ఆపరేషన్**
**పలువురు ఉగ్రవాదుల అరెస్ట్.. వారిలో నలుగురు డాక్టర్లు**



**న్యూ ఢిల్లీ, నవంబర్ 10 :**
దేశ రాజధాని ఢిల్లీ సమీపంలో ఉగ్రవాదులకు సంబంధించిన ఆయుధాలు భారీఎత్తున లభ్యమయ్యాయి. హరియాణాలోని ఫరిదాబాద్‌లో 350 కిలోల అమ్మోనియం నైట్రేట్ సంబంధిత పేలుడు పదార్థాలు, ఒక రైఫిల్ సహా 20 టైమర్లను స్వాధీనం చేసుకున్నట్టు స్థానిక పోలీస్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. ఉగ్రనిరోధక చర్యల్లో జమ్మూకశ్మీర్ పోలీసులు భారీ విజయం సాధించారు. హరియాణా పోలీసులతో కలిసి నిర్వహించిన సంయుక్త ఆపరేషన్‌లో అంతర్రాష్ట్ర, అంతర్జాతీయ ఉగ్ర మాడ్యూల్ గుట్టురట్టు చేశారు. నిషేధిత జైషే మహమ్మద్, అన్సార్ ఘజ్‌వత్-ఉల్-హింద్ ఉగ్రసంస్థలతో సంబంధం ఉన్న ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఇందులో ముగ్గురు వైద్యులూ ఉన్నారు. ఈ క్రమంలోనే పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. జమ్మూకశ్మీర్ పోలీసు జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి వెల్లడించిన వివరాల ప్రకారం..అక్టోబరు 19న శ్రీనగర్‌లోని బన్‌పొరా నౌగామ్ ప్రాంతంలో పోలీసులు, భద్రతాబలగాలను లక్ష్యంగా చేసుకుని.. జైషే మహమ్మద్ పోస్టర్లు వెలిశాయి. ఈ వ్యవహారంపై ఉపా చట్టంతోపాటు ఆయా (మిగతా 2లో)

## సిఐఐ సదస్సుకు సర్వం సిద్ధం

**విశాఖ సిఐఐ సదస్సుపై కేబినేట్‌లో చర్చ**
**14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం**
**9 లక్షల 76 వేల 248 కోట్లు పెట్టుబడులు వస్తాయని అంచనా**



**అమరావతి, నవంబర్ 10 :**
విశాఖలో ఈనెల 14, 15 తేదీలలో జరిగే 30వ పార్టనర్ షిప్ సమ్మిట్‌కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేస్తోంది. పార్టనర్ షిప్ సమ్మిట్‌పై సోమవారంఏపీ కేబినెట్ సమావేశంలో చర్చించారు. ఈనెల 14న తొలిరోజు ఓపెనింగ్ ప్లీనరీతో సదస్సు ప్రారంభం కానుంది. తీవ్రమైన ప్రతికూల పరిస్థితులు, ఆర్థిక మందగమనం ఉన్నప్పటికీ భారత్ 65 శాతం వృద్ధి రేటును సాధించిన అంశంపై ఓపెనింగ్ ప్లీనరీలో చర్చ జరుగనుంది. రెండు రోజుల పాటు జరిగే సదస్సులో కేంద్రం ప్రభుత్వం నుంచి మంత్రులు నిర్మలా సీతారామన్, పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, అశ్వినీ వైష్ణవ్, అన్నపూర్ణాదేవి, జితేంద్ర సింగ్‌లు హాజరుకానున్నారు. అలాగే ఈ సదస్సుకు 45 దేశాల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు. అంతర్జాతీయంగా ఖ్యాతి గడించిన 8 మంది స్పీకర్‌లు ఈ సదస్సులో పాల్గొంటారు. పార్టనర్ షిప్ సమ్మిట్‌లో ఒక ప్లీనరీ సెషన్, సీఐఐ ద్వారా జరిగే టెక్నికల్ సెషన్లు 27, రాష్ట్ర స్థాయిలో సీఐఐతో కలిసి సంయుక్తంగా 11 సెషన్‌లు జరుగనున్నాయి. దేశీయ అంశాలతో 5 సెషన్‌లు, ఒక వీడ్కోలు సెషన్‌లతో సదస్సుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సదస్సు ద్వారా 9 లక్షల 76 వేల 248 కోట్లు (మిగతా 2లో)

## గంజాయి పట్టివేత

**ముదిగుబ్బలో గంజాయి వ్యాపారంపై పోలీస్ దాడులు**
**మూడు కిలోల గంజాయి, బైక్ స్వాధీనం..**
**14 మంది అరెస్టు.. వారిలో ఇద్దరు బాలనేరస్తులు**
**డీఎస్పీ హేమంత్‌కుమార్**



**ముదిగుబ్బ, నవంబర్ 10 :**
గంజాయి నిర్మూలనలో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు ధర్మవరం డీఎస్పీ హేమంత్‌కుమార్ పర్యవేక్షణలో ముదిగుబ్బ సీఐ శివరాముడు సిబ్బంది సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ పరిధిలో విస్తృత దాడులు చేపట్టారు. ఈ దాడుల్లో గంజాయి విక్రయిస్తూ, సేవిస్తూ ఉన్న 14 మందిని పోలీసులు (మిగతా 2లో)

## దేవుణ్ణి అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు

- వైసీపీ నాయకులను వేదించడమే చంద్రబాబు ప్రభుత్వం పని...
- ఎల్లో మీడియాను అడ్డుపెట్టుకుని నిరంతరం నిందలు...
- చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే అధికారులతో సిట్‌లు...
- బెదిరించి వైసీపీ నేతల పేర్లు చెప్పిస్తారు...
- దేవుడిని సైతం నీచ రాజకీయాలకు వాడుకుంటున్న దుస్థితి...
- టిటిడిని అడ్డుపెట్టుకుని వైసీపీపై బరదజల్లడమే పని...
- మాజీ మంత్రి అంబటి రాంబాబు...



**అమరావతి, నవంబర్ 10 :**
వైఎస్సార్‌సీపీ నేతలను వేధించడమే ఏకైక అజెండాతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తోందని వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. ఏడాదిన్నర కాలంలో అనేక నిదర్శనాలున్నాయి.సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ నీచరాజకీయాలు చేస్తున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయాలను , దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబునుఆ దేవుడు కూడా క్షమించడని అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీపై నిందలు వేయడానికి తన ఎల్లో మీడియాను వాడుకుంటారు. వైఎస్సార్‌సీపీ నేతలపై కక్ష తీర్చుకునేందుకు ముందుగా కొన్ని కథనాలను రాయిస్తారు. ఏదో జరిగిపోతుందనే భావన ప్రజలకు కలిగేలా చేస్తారు. ఆ తర్వాత ఏదో పెద్ద నేరం చేసేశారని నమ్మించడానికి దర్యాప్తు కోసం సిట్‌ను ఏర్పాటు చేస్తారు.చంద్రబాబు మోచేతి నీళ్లు తాగే ఐపీఎస్ అధికారులతో సిట్ వేసి విచారణ చేయిస్తారు. ఎవరో ఒకరిని తీసుకొచ్చి బలవంతంగా వారితో వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు. బెదిరించి వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పిస్తారు.లేదంటే భౌతికంగా దాడి చేసి చెప్పిస్తారు. (మిగతా 2లో)

### పరకామణి చోరీ కేసు
## దర్యాప్తులో వేగం



**అమరావతి, నవంబర్ 10 :**
తిరుమల పరకామణి చోరీ కేసులో అక్రమాలపై సీఐడీ దర్యాప్తు ముమ్మరం చేసింది. హైకోర్టు ఆదేశాలతో సిఐడి దర్యాప్తు చేపట్టింది. ఇప్పటికే సిసిటివి ఫుటేజీని పరిశీలించింది. తాజాగా తిరుపతి పద్మావతి అతిథి గృహంలో అధికారుల విచారణ కొనసాగుతోంది. గతంలో తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో పని చేసిన పోలీసులు ఎస్సై లక్ష్మీరెడ్డి, సీఐ జగన్‌మోహన్ రెడ్డి విచారణకు హాజరయ్యారు. పరకామణి చోరీ సమయంలో తితిదే వీజీవోగా పనిచేసిన గిరిధర్ కూడా విచారణకు వచ్చారు. తిరుమల పరకామణిలో రవి కుమార్ అనే వ్యక్తి ఓ మఠం తరఫున పనిచేసేవాడు. ఏళ్లతరబడి గుమస్తాగా ఉంటూ.. విదేశీ కరెన్సీని లెక్కించేవాడు. చాలాకాలంగా విదేశీ కరెన్సీని పక్కదోవ పట్టించారనే ఆరోపణలు అతనిపై ఉన్నాయి. వైకాపా హయాంలో 2023 ఏప్రిల్ 29న విదేశీ కరెన్సీని లెక్కిస్తూ.. అందులో కొన్ని నోట్లను పంచెలో ప్రత్యేకంగా కుట్టించుకున్న అరల్లో దాచుకున్నాడు. అతని కదలికలపై అనుమానం వచ్చి సిబ్బంది తనిఖీ చేయగా పట్టుబడ్డాడు. దీనిపై అప్పటి ఏవీఎస్వో (మిగతా 2లో)

# అస్తమించిన మనిషి అందెశ్రీ



(మొదటి పేజి (తరువాయి)

పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు. అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# భారీగా ఆయుధాలు స్వాధీనం

(మొదటి పేజి (తరువాయి)

చట్టాల కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా.. ఉగ్రవాద భావజాలం కలిగిన విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌తో కూడిన ఓ ఉగ్రవ్యవస్థ వెలుగుచూసింది. ఈ బృందానికి పాకిస్థాన్, ఇతర దేశాల నుంచి పనిచేస్తున్న హ్యాండ్లర్లతో సంబంధాలున్నాయి. సామాజిక, ధార్మిక కార్యక్రమాల ముసుగులో అవసరమైన నిధులు సేకరించారు. వ్యక్తుల్లో తీవ్రవాద భావజాలాన్ని ప్రేరేపించి ఉగ్రసంస్థల్లో చేర్పించడం, లాజిస్టిక్స్ ఏర్పాటు, ఆయుధాలు, మందుగుండు సామగ్రితోపాటు ఐఈడీల తయారీకి అవసరమైన పదార్థాల సేకరణలో పాల్గొన్నట్లు గుర్తించాం. ఈ కార్యకలాపాల సమన్వయం కోసం నిందితులు ఎన్‌క్రిప్టెడ్ ఛానెళ్లను ఉపయోగించారని పోలీసు ప్రతినిధి వెల్లడించారు. ఉగ్ర పోస్టర్లు అంటించిన డాక్టర్‌ను విచారిస్తే భారీ ఆయుధ డంప్ వెలుగులోకి.. వచ్చింది. అరెస్టైన వైద్యుల్లో జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంకు చెందిన డా.ఆదిల్, పుల్వామాకు చెందిన డా.ముజమ్మిల్ అహ్మద్, లఖ్‌నవూకు చెందిన డా.షాహీన్ ఉన్నారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో డా.ముజమ్మిల్ అహ్మద్ అద్దె నివాసంలో పోలీసులు భారీ ఎత్తున పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఇతడు అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయంలో బోధకుడిగా పనిచేస్తున్నాడు. శ్రీనగర్‌లో జైషే మమహ్మద్ పోస్టర్లు వేసిన కేసులోనూ వాంటెడ్‌గా ఉన్నాడు. ఇతడిని అరెస్టు చేసినట్లు అంతకుముందు ఫరీదాబాద్ కమిషనర్ సతేందర్ కుమార్ గుప్తా వెల్లడించారు. మరోవైపు.. షాహీన్ కారులో ఓ ఏకే-47 రైఫిల్ లభ్యమైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జమ్మూకశ్మీర్ లోని ఆయా ప్రాంతాలతోపాటు హరియాణాలోని ఫరీదాబాద్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని సహరన్‌పుర్‌లో స్థానిక పోలీసులతో కలిసి సోదాలు నిర్వహించాం. ఈ క్రమంలోనే మరికొంతమంది నిందితుల పాత్ర బయటపడింది. వారినీ అరెస్టు చేస్తాం. ఇప్పటివరకు ఓ చైనీస్ స్టార్, బెరెట్టా పిస్టల్స్, ఏకే 56, ఏకే క్రింకోవ్ రైఫిళ్లు, 2,900 కిలోల ఐఈడీ తయారీ పదార్థాలు స్వాధీనం చేసుకున్నాం. నిధులకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని జమ్మూకశ్మీర్ పోలీసు ప్రతినిధి తెలిపారు. వీటితో పాటు మూడు మ్యాగజైన్లు, పిస్టల్, వాకీటాకీ సెట్‌ను స్వాధీనపరచుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. శ్రీనగర్‌లో అక్టోబర్ 27న జైష్-ఎ-మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు మద్దతుగా పలు పోస్టర్లు వెలిశాయి. వీటిని కశ్మీర్‌కు చెందిన వైద్యుడు ఆదిల్ అహ్మద్ రాథర్ వేసినట్టు సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు పసిగట్టారు. సదరు వ్యక్తి ఉత్తర్ ప్రదేశ్ సహరాన్‌పుర్‌లోని ఓ ఆస్పత్రిలో వైద్యుడిగా సేవలందిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. అతణ్ని గతవారం అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. నిందితుడు గతేడాది అక్టోబర్ ముందువరకూ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో విధులు నిర్వర్తించాడని, అక్కడ అతని లాకర్‌ను తనిఖీ చేయగా ఒక రైఫిల్ దొరికిందని తెలిపారు. అతను ఇచ్చిన సమాచారం ప్రకారమే ఫరిదాబాద్‌లో ఈ రికవరీ జరిగినట్టు వెల్లడించారు. నిందితుడు రాథర్ చెప్పిన ప్రకారం.. ముజామ్మిల్ షకీల్ అనే మరో డాక్టర్ వద్ద కూడా పేలుడు పదార్థాలు, ఆయుధ సామాగ్రి నిల్వ ఉన్నట్టు తేలింది. దీంతో పుల్వామాకు చెందిన షీకల్‌నూ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతడు ఫరిదాబాద్‌లోని ఆల్-ఫలాహ్ ఆస్పత్రిలో పనిచేస్తున్నాడు. ఈ ఘటనకు సంబంధించి ఓ మహిళా వైద్యురాలి కారులో ఒక రైఫిల్, పిస్టల్ బయటపడ్డాయి. ఆమె మందుగుండు సామాగ్రిని నిల్వచేసేందుకు వినియోగించిన కారును స్వాధీనం చేసుకున్న దర్యాప్తు అధికారులు.. ఆమెపై విచారణ చేపట్టారు.

# దేవుణ్ణి అడ్డం పెట్టుకుని నీఛ రాజకీయాలు

(మొదటి పేజి (తరువాయి)



లేదంటే భౌతికంగా దాడి చేసి చెప్పిస్తారు. బలవంతంగా పేర్లు చెప్పించడం .. వైఎస్సార్‌సీపీ నేతలపై కేసులు పెట్టడమే చంద్రబాబు ప్రభుత్వం పని. దేవుడిని సైతం తన స్వార్థ రాజకీయాలకు వాడుకునే నీచమైన స్థితికి చంద్రబాబు దిగజారిపోయారు. చంద్రబాబు రాజకీయ కక్షలకు తిరుపతి వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని అడ్డుపెట్టుకుంటున్నారు.టిటిడిని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్‌పై బురదజల్లుతున్నారు. పరమ పవిత్రమైన తిరుపతి లడ్డూని కల్తీ అయ్యిందని చంద్రబాబు దుర్మార్గంగా ప్రచారం చేశారు. జగన్‌పై బురద చల్లడానికే చంద్రబాబు ఇలాంటి తప్పుడు ప్రచారం చేశారు. పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందంటూ అసత్య ప్రచారం చేశారు.సీబీఐ విచారణ జరిపించాలని మాజీ టీటీడీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.కోర్టు సీబీఐ ఆధ్వర్యంలో సిట్ ద్వారా విచారణ చేయించాలని చెప్పింది. దేవుడిని సైతం రాజకీయాలకు వాడుకోవద్దని చంద్రబాబుకు చురకలు అంటించింది. కోర్టుకు వెళ్లినందుకు వైవీ సుబ్బారెడ్డిపై కక్ష తీర్చుకునేందుకు వరుస కథనాలు రాయించారు. చిన్న అప్పన్న అనే వ్యక్తిని జూన్ 6వ తేదీన సిట్ విచారించింది. వైఎస్సార్‌సీపీ నేతల పేర్లు చెప్పాలని చిన్న అప్పన్నపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చారు. ఏపీలో ఏదైనా పెద్ద ఇష్యూ జరగగానే లడ్డూ వ్యవహారాన్ని తెరపైకి తెస్తారు.నెయ్యిలో కల్తీ ఉందని ఇంత వరకూ నిరూపించలేకపోయారు. లడ్డూ ప్రసాదాన్ని ఇప్పటి వరకూ ఎక్కడికీ టెస్టుకు పంపించనే లేదు. కానీ లడ్డూ కల్తీ అయిపోయిందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చిన్న అప్పన్న 2018 వరకూ వైవి.సుబ్బారెడ్డి వద్ద పీఏగా పనిచేశారు. అంతకంటే ముందు వేమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి వద్ద కూడా పనిచేశారు. చంద్రబాబు టా÷-గ్గ÷ట్ వైవీ సుబ్బారెడ్డి కాబట్టి వేరే నేతల పేర్లు బయటికి రావు. ఇప్పటి మంత్రి పార్థసారథి గతంలో టీటీడీ పర్చేజింగ్ కమిటీలో ఉన్నారు. వైవీ సుబ్బారెడ్డి వైఎస్సార్‌సీపీ నేత కాబట్టి ఆయన్ని టా÷-గ్గ÷ట్ చేశారు.2014-19 మధ్య చంద్రబాబు హయాంలో నెయ్యి ఖరీదు 276 రూపాయలు మాత్రమే. ఏదో ఒక విధంగా దైవాన్ని అడ్డు పెట్టుకుని వైఎస్సార్‌సీపీ, జగన్‌పై బురదజల్లడమే చంద్రబాబు పని. మా పార్టీ నుంచి ప్రజలను దూరం చేయాలన్నదే చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబు,లోకేష్ చేస్తున్నది చాలా నీచమైన రాజకీయం అని విమర్శలు గుప్పించారు. దేవాలయాలను, దైవాన్ని అడ్డుపెట్టుకుని ఘోరమైన తప్పిదాలు చేస్తున్న చంద్రబాబును దేవుడు కూడా క్షమించడు. ఎవరిపై కక్ష తీర్చుకుందాం..ఎవరిని లోపల వేద్దామనేదే చంద్రబాబు ఆలోచన .చంద్రబాబు,లోకేష్ వైఎస్సార్‌సీపీపై కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని హితువు పలికారు.

# రైతన్నలకు పీఎం కిసాన్

(మొదటి పేజి (తరువాయి)


తొలిగించినట్లుగా వస్తున్న వార్తల నేపథ్యంలో కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఈ పథకానికి సంబంధించిన వెబ్ సైట్ లో పూర్తి వివరాలు అందుబాటులో ఉంచింది. ఇక, నిధుల జమ పైనా అధికారులు కీలక సమాచారం వెల్లడించారు.పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతీ రైతుకు రూ 2 వేలు చొప్పున నిధులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టులో 20వ విడత నిధులను విడుదల చేసారు. అదే సమయంలో ఏపీ ప్రభుత్వం సైతం అన్నదాత సుఖీభవ కింద ఇస్తామని చెప్పిన రూ 20 వేలలో పీఎం కిసాన్ నిధులు మినహాయించి.. మిగిలిన రూ 14 వేలు మూడు విడతులగా పీఎం కిసాన్ నిధులతో జమ చేసేందుకు నిర్ణయించింది. అందులో భాగంగా ఆగస్టు లో పీఎం కిసాన్ తో కలిపి తొలి విడత గా రూ 5 వేలు రైతుల ఖాతాల్లో జమ చేసింది. దీంతో, ఇప్పుడు పీఎం కిసాన్ కింద రూ 2 వేలు, అన్నదాత సుఖీభవ పథకం కింద రెండో విడతగా రూ 5 వేలు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. పీఎం కిసాన్ నిధులను ఈ నెలలోనే విడుదల చేస్తామని అధికారులు వెల్లడించారు.ఇక, పీఎం కిసాన్ పథకం లో లక్షలాది మంది రైతుల పేర్లు లబ్ధిదారుల జాబితా నుండి తొలగింపు పైన పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. దీంతో, పీఎం కిసాన్ వెబ్ సైట్ లో అధికారులు ఈ అంశం పైన స్పష్టత ఇచ్చారు. అనేక మంది రైతుల పేర్లను తాత్కాలికంగా తొలగించడానికి గల కారణాలను కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. నిబంధనల ప్రకారం అనర్హులు అయినప్పటికీ కొందరు లబ్ధిదారులు ఈ ప్రయోజనం పొందుతున్నారు. నిబంధనల ప్రకారం కుటుంబంలో ఒక సభ్యుడు మాత్రమే ప్రయోజనం పొందవలసి ఉండగా.. చాలా కుటుంబాలలో భర్తలు, భార్యలు లేదా మైనర్ పిల్లలు విడివిడిగా దరఖాస్తు చేసుకున్నారు. ఫిబ్రవరి 1, 2019 తర్వాత భూమిని కొనుగోలు చేసిన రైతులు కూడా ఈ పథకం కింద ప్రయోజనాలు పొందకూడదు. ఈ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోని లేదా నిబంధనలను ఉల్లంఘించిన లక్షలాది మంది రైతుల పేర్లను తాత్కాలికంగా తొలగించినట్లు ప్రభుత్వం పేర్కొంది.కాగా, అర్హులైన రైతులకు తిరిగి అవకాశం ఇస్తున్నట్లు వెల్లడించింది. ధృవీకరణ తర్వాత అర్హత ఉన్న ప్రతీ రైతుకు తిరిగి లబ్ధిదారుగా గుర్తుంపు దక్కుతుందని స్పష్టం చేసింది. దీంతో.. ఇదే సమయంలో రైతులు %ూవీ% కిసాన్ వెబ్‌సైట్‌ను సందర్శించి వీటిని చెక్ చేసుకోవాలని సూచించారు. పోర్టల్ లో ఎలిజిబులిటీ స్టేటస్ ద్వారా అర్హులో కాదో స్పష్టత వస్తుంది. ఇక.. 21వ విడత నిధుల విడుదల పైన చర్చ జరుగుతోంది. వరుసగా తుఫాన్లు.. వరదలతో నష్టపోయిన రాష్ట్రానికి రైతుల కు ఇప్పటికే 21వ విడత నిధులను విడుదల చేసారు. మిగిలిన రాష్ట్రాలకు దీపావళి సమయంలోనే జమ చేస్తారని భావించారు. అయితే.. బీహార్ ఎన్నికల కారణంగా బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. రేపు (మంగళవారం) బీహార్ లో పోలింగ్.. 14న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఆ తరువాత మూడో వారంలో ఈ నిధులు జమ చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునీకరణ

(మొదటి పేజి (తరువాయి)

రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్ట్‌లు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎ÷-లాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎ÷-లాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# అర్హులందరికీ ఇల్లు



(మొదటి పేజి (తరువాయి)

సరిచేయాలని దిశానిర్దేశర చేశారు. విషయాన్ని కూటమి ఎమ్మెల్యేలకు మంత్రులే వివరంగా చెప్పాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించారు. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు ఎజెండాగా పెట్టుకుని ఇంచార్జి మంత్రులు పరిష్కారం చేయాలని ఆదేశించారు. అనంతపురంలో రెవెన్యూ సమస్యలను రెవెన్యూ అధికారులందరూ కూర్చోబెట్టి పరిష్కారం చేశారని గుర్తు చేశారు. అనేక వివాదాలకు సంబంధించి రెండు పార్టీలు రాజీ పడినప్పటికీ కొంతమంది ప్రజాప్రతినిధులు ఒప్పుకోవడం లేదన్నారు. మంత్రులు ఈ విషయమై ఎమ్మెల్యేలందరికీ గట్టిగా చెప్పాలని అన్నారు. ఎర్ర చందనం విషయంలో పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన ఆక్రమణలను తాను హెలికాప్టర్ నుంచి వీడియో తీశానని చెప్పారు. త్వరలోనే ఈ వీడియో రిలీజ్ చేస్తానని తెలిపారు. దీంతో పవన్ చొరవను సిఎం చంద్రబాబు అభినందించారు.

**కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి...**

రాష్ట్రంలో రూ.లక్ష కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. క్వాంటం కంప్యూటింగ్ విధానానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమైంది. దాదాపు మూడున్నర గంటల పాటు సాగిన ఈ భేటీలో.. సుమారు అజెండాలోని 70 అంశాలపై చర్చించారు. అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు, నిపుణులు, క్వాంటం కంప్యూటింగ్ విడిభాగాల సంస్థలకు ఏపీ కేంద్రంగా మారు తోందన్నారు. ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించడమే క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్ లక్ష్యమన్నారు. 5 వేల మంది నిపుణులు, స్టార్టప్‌లు రాష్ట్రానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా విశాఖలో రహేజా సంస్థ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.విశాఖ జిల్లా కాపులుప్పాడలో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చింది. తిరుపతి, ఓర్వకల్లులో పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. డెడికేటెడ్ డ్రోన్ ఇండస్ట్రీస్ ఏర్పాటుకు ఓర్వకల్లులో 50 ఎకరాల కేటాయింపు చేశారు. నెల్లూరులో ఫైబర్ సిమెంట్ ప్లాంటు కోసం బిర్లా గ్రూప్‌నకు భూమి కేటాయింపునకు కేబినేట్ ఆమోదించింది.ఓర్వకల్లులో సిగాచి ఇండస్ట్రియల్ లిమిటెడ్ సింథటిక్ ఆర్గానిక్ ప్లాంట్‌కు 100 ఎకరాల కేటాయింపు చేశారు.అనకాపల్లి జిల్లాలో డోస్కో ఇండియా లిమిటెడ్‌కు 150 ఎకరాల కేటాయింపునకు అనుమతి ఇచ్చింది. కృష్ణా జిల్లా బాపులపాడులో 40 ఎకరాల్లో వేద ఇన్నోవేషన్ పార్కు ఏర్పాటు కానుంది. అనంతపురంలో టీఎంటీ బార్ ప్లాంట్‌కు 300 ఎకరాలకుపైగా కేటాయింపునకు ఆమోదం దక్కింది. రాష్ట్రంలో డిజిటల్ అనుసంధాన స్పేర్ వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. ప్రతి మండలంలో 20-30 వర్క్ స్టేషన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసేవారికి ప్రభుత్వ ఆర్థిక సాయం అందించనుంది. విశాఖలో ఐటీ సంస్థల ఏర్పాటు ప్రతిపాదనలకు ఆమోదం ఇచ్చింది. విశాఖలో రియాల్టీ లిమిటెడ్ ఐటీ పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

**మొంథా తుఫాన్ సమయంలో మంత్రుల పర్యవేక్షణ...కేబినేట్‌లో అభినందించిన సిఎం చంద్రబాబు**

మొంథా తుఫాను సమయంలో క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసినందుకు మంత్రులను సీఎం చంద్రబాబు అభినందించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం సందర్భంగా వారిని అభినందించారు. ప్రతీ మంత్రి స్వయంగా ప్రాంతాల్లో ఉండి ప్రజలకు వేగంగా సహాయం అందేలా చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. మొంథా తుఫాను సమయంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్లే సహాయక చర్యలు అత్యంత వేగంగా జరిగాయని తెలిపారు సీఎం చంద్రబాబు. ఆర్టీజీ సెంటర్ ద్వారా నిరంతర పర్యవేక్షణ, టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మంత్రులు, అధికారులు టీం స్పిరిట్‌తో పనిచేయడం ఈ ఫలితాలకు ప్రధాన కారణమని చంద్రబాబు పేర్కొన్నారు. తుఫాను సమయంలో అందరూ ఎలా కష్టపడ్డారో తాను ప్రత్యక్షంగా గమనించినట్టు వెల్లడించారు.

# సిఐఐ సదస్సుకు సర్వం సిద్ధం

(మొదటి పేజి (తరువాయి)

ఎట్టుబడులు వస్తాయని అంచనా వేయగా.. దాదాపు 7 లక్షల 48వేల 427 మందికి ఉద్యోగావకాశాలు లభించే అవకాశం ఉంది. ఈ సదస్సులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 30 ప్రాజెక్టులు ప్రారంభించనుండగా, 82 ప్రాజెక్టులకు శంఖుస్థాపనకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# ఢిల్లీలో భారీ పేలుడు

(మొదటి పేజి (తరువాయి)

తరలించి చికిత్స అందిస్తున్నారు.సమాచారం అందిన వెంటనే ఫైర్ సిబ్బంది, ఢిల్లీ పోలీసులు రంగంలోకి దిగారు. మంటలను ఆర్పిన తర్వాత, పోలీసులు పేలుడుకు సంబంధించిన ఆధారాలు సేకరించడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించారు. ఫోరెన్సిక్ ,స్పెషల్ సెల్ బృందాలు ఘటనా స్థలాన్ని పూర్తిగా ఆధీనంలోకి తీసుకుని, పేలుడు స్వభావాన్ని నిర్ధారించే పనిలో నిమగ్నమయ్యాయి.ఈ పేలుడు జరగడం వెనుక ఉన్న సమయం మరింత సంచలనంగా మారింది. సోమవారం ఉదయమే ఢిల్లీ పోలీసులు నగర శివార్లలో ఉగ్రవాద కుట్రను భగ్నం చేసి, ఏడుగురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు. ఈ కీలక పరిణామం జరిగిన కొద్ది గంటల్లోనే పేలుడు సంభవించడం అనేక అనుమానాలకు తావిస్తోంది.ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం దేశ రాజధాని ఢిల్లీలో హై అలర్ట్ ప్రకటించింది. నగరంలోని అన్ని కీలక ప్రాంతాలు , రద్దీగా ఉండే మెట్రో స్టేషన్లు, మార్కెట్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ బ్లాస్ట్ కేవలం ప్రమాదమా, లేక ఉగ్రవాద చర్యలలో భాగమా అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

# గంజాయి పట్టివేత

(మొదటి పేజి (తరువాయి)

పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఇద్దరు బాలనేరస్తులను గుర్తించారు. డీఎస్పీ మహేష్‌కుమార్ మాట్లాడుతూ దాడుల్లో మూడు కిలోల గంజాయి, ఒక మోటార్‌సైకిల్ స్వాధీనం చేసుకున్నామని, స్వాధీనం చేసిన గంజాయి విలువ సుమారు రూ.50,000 ఉంటుందని వెల్లడించారు. ముద్దుల నందకుమార్, మేకల సాయితేజ, పోతిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, ముత్తన సాయికుమార్, ముత్తన గణేష్, ముష్టూరు దాదాపీర్, నిధికుమార్, మేకల నగేష్, సాకే పవన్‌కుమార్, చెన్నంపల్లి గణేష్, తలసూరి ప్రవీణ్‌కుమార్, అనంతపురం టీవీ టవర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ కాలనీకి చెందిన షికారి గోవిందు, అలాగే ఇద్దరు బాలనేరస్తులను అరెస్ట్ చేశామన్నారు.

పోలీసుల దర్యాప్తులో బయటపడిన వివరాల ప్రకారం, అనంతపురం ప్రాంతానికి చెందిన గంజాయి వ్యాపారి షికారి గోవిందు వద్ద నుంచి ముద్దుల నందకుమార్, ముత్తన సాయికుమార్, మేకల సాయితేజ, పోతిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, ముత్తన గణేష్ కిలో గంజాయిని రూ.18,000కు కొనుగోలు చేసి, వాటిని చిన్న ప్యాకెట్లుగా ప్యాక్ చేసి రూ.200, రూ.400 వరకు విక్రయిస్తున్నట్లు తెలిపారు. అరెస్ట్ చేసిన వారందరినీ కోర్టులో హాజరుపరచనున్నట్లు డీఎస్పీ మహేష్‌కుమార్ తెలిపారు.గంజాయి వ్యాపారంపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా వాహనాలు నడిపే మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని హెచ్చరించారు.

# పరకామణి కేసు దర్యాప్తు...

(మొదటి పేజి (తరువాయి)

సతీష్‌కుమార్ ఫిర్యాదు చేయడంతో రవికుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఆరోజు అతడు 900 డాలర్లు అపహరించగా, అప్పట్లో వాటి విలువ రూ.72 వేలుగా తేల్చారు. అసలు దొరికింది 112 నోట్లని, రికార్డుల్లో తొమ్మిది నోట్లే చూపించారనే ఆరోపణలు వచ్చాయి. ఇలా చాలాకాలంగా పరకామణిలో చేతివాటం చూపించి కాజేసిన సొమ్ముతో రవికుమార్ రూ.కోట్లకు పడగలెత్తాడని ఆరోపణలున్నాయి. ఇది తెలుసుకున్న వైకాపాలోని కొందరు పెద్దలు లోక్‌అదాలత్‌లో కేసును రాజీ చేయించి, అతడి ఆస్తులను కొట్టేసినట్లు చెబుతున్నారు.

# వందేమాతరం తప్పని సరి

**లక్నో, నవంబర్ 10 :**

:ఉత్తర్ ప్రదేశ్‌లో యోగి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లో ఇకమీదట వందేమాతరం గేయాన్ని తప్పనిసరిగా ఆలపించాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ సోమవారం తెలిపారు. ఈ మేరకు గోరఖ్‌పుర్‌లో 'ఏక్తా యాత్ర పేరిట నిర్వహించిన సామూహిక వందేమాతరం కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఇలా ప్రతీ పాఠశాలలో జాతీయ గేయాన్ని పాడటం ద్వారా.. పిల్లలకు చిన్ననాటి నుంచే దేశభక్తితో పాటు జాతీయ గేయంపై గౌరవభావం వంటివి అలవడతాయన్నారు. వందేమాతరంను వ్యతిరేకించే వారు దేశ ఐక్యత, సమగ్రతను అవమానించినట్టేనని ఈ సందర్భంగా యోగి అన్నారు. దేశంలో నివసించే ప్రతి పౌరుడూ విధేయతగా, ఐక్యత కోసం పనిచేయాలని కాంక్షిస్తున్నట్టు ఆయన చెప్పారు. కులం, ప్రాంతం, భాషల పేరుతో సమాజాన్ని విభజించే వంటి అంశాలను గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని వ్యతిరేకించాలని యోగి సూచించారు. ఇలాంటి విభజనలు కొత్త జిన్నాలను సృష్టించే కుట్రలో భాగమని అని ఆయన చెప్పుకొచ్చారు. దేశంలో నూతన జిన్నాలకు తెరలేపకుండా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ఎందరికో స్ఫూర్తి రగిలించిన 'వందేమాతరం' గేయాన్ని 1875 నవంబర్ 7న బంకిం చంద్ర ఛటర్జీ రచించారు. ఇది తొలిసారిగా 'ఆనంద్‌మఠ్' నవలలో ప్రచురితమైంది. ఈ గేయానికి 2025 నవంబర్ 7 నాటికి 150 వసంతాలు పూర్తయ్యాయి. దీనిని ఏడాది పాటు దేశవ్యాప్తంగా ఓ ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహించాలని ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పీఎం నరేంద్రమోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. 'వందేమాతరం' అనే పదం ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడం సహా.. నూతన భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందని మోదీ పేర్కొన్నారు.

## మరో పది కార్పొరేషన్లకు

# డైరెక్టర్లు..

## ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అమరావతి, నవంబర్ 10 :**

కూటమి ప్రభుత్వం మరో పది కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించింది. ఒక్కో కార్పొరేషన్‌కు దాదాపు 15 మంది చొప్పున డైరెక్టర్లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. తెదేపాతోపాటు జనసేన, భాజపా నేతలకు కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రాధాన్యత ఇచ్చింది. ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు, ఎస్సీ కమిషన్, మైనార్టీ కమిషన్, లేబర్ వెల్ఫేర్‌బోర్డు, కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కోమటి/కళింగ, వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు, దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ, ముదలియర్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్, సగర/ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం జాబితాను విడుదల చేసింది.


సీహెచ్సీలో గర్భిణులకు అన్నదానం చేస్తున్న డాక్టర్ శివకార్తీకరెడ్డి, తహసీల్దార్ శర్మిల..

# అన్నదానం మహాపుణ్యకార్యం

## తహసీల్దార్ శర్మిల..
## సీహెచ్సీలో గర్భిణులకు అన్నదానం..

**పామిడి, నవంబర్ 10:**
అన్నదానం మహాపుణ్యకార్యం అని తహసీల్దార్ శర్మిల పేర్కొన్నారు. పట్టణంలోని సీహెచ్సీలో మాలమహానాడు అధ్వర్యంలో సోమవారం ర్భిణులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ శర్మిల మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. డాక్టర్ శివకార్తీకరెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపాదించిన దానిలో కొంత నిరుపేదలను ఆదుకోవటానికి వినియోగిస్తే మానవ జన్మకు సార్ధకం ఏర్పడుతుందని తెలిపారు. వైద్యసేవల కోసం సీహెచ్సీకి వస్తున్న గర్భణీలకు మాలమహానాడు వారు అన్నదానం చేస్తుండటం అభినందించదగ్గ విషయం అన్నారు. మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాలరామాంజనేయులు మాట్లాడుతూ సంపాదన శాశ్వితం కాదని సంతోషంగా జీవించటం ముఖ్యమని గత కొంత కాలంగా సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజాభ్యున్నతికి పాటుపడుతున్నామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో హెడ్ నర్స్ శివకుమారి, ఫార్మాసిస్టు సుధారాణి, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, గర్భణీలు పాల్గొన్నారు.

# తాడిపత్రి నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి

## రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్..

**యాడికి, నవంబర్ 10 :**
తాడిపత్రి నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ ఏపి రైతు సంఘం అధ్వర్యంలో సోమవారం యాడికి తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ ప్రతాపరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ యాడికి మండలంతో పాటు తాడిపత్రి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పత్తి, వేరుశనగ, మొక్కజొన్న తదితర పంటలు సాగుచేసి జూన్, జూలై నెలలో సరైన వర్షాలు లేక పంట పెట్టుబడి కూడా రాక రైతులు నష్టపోయారన్నారు. అయితే కరువు మండలాల జాబితాలో తాడిపత్రి యోజకవర్గాన్ని చేర్చడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయన్నారు. రైతాంగం సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. పాలకులు అధికారంలోకి రాకముందు రైతే రాజు రైతు లేనిదే రాజ్యం లేదు అని గొప్పగొప్ప మాటలు చెప్పడం, అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటలు నీటి మూటలుగా మారుతున్నాయి అందువలన రైతులు ప్రతియేటా అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యల వైపు మల్లుతున్నారు ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం కూడా తగ్గిపోయిందన్నారు. పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని, క్వింటాలుకు 12 వేలు ఇవ్వాలని, వేరుశనగ, తదితర పంటలు రైతు సేవా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరతో కోనుగోలు చేయాలని కోరారు. అరటి ధర 2 వేలకు పడిపోవడంతో రైతుల భాధలు అంతాఇంతా కాదన్నారు. అరటిరైతులకు గిట్టుబాటుధర ఇచ్చి అదుకోవాలన్నారు. ప్రతి రైతుకు 20 వేలు అన్నదాత సుఖీభవ వెంటనే అందించాలని, పంటలు నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందించాలని, నకిలీ విత్తనాలు, ఎరువులు, అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు చేపట్టేలా చట్టాలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రినియోజకవర్గం అధ్యక్షకార్యదర్శులు ఓబిరెడ్డి, ఆదినారాయణ, రైతుసంఘం నాయకులు రాముడు, రాఘవ, శివశంకర, చిన్నకుళ్ళాయిరెడ్డి, రసూల్, వెంకటరమణ, రామప్ప, ఆదిరంగారెడ్డి, మారుతిప్రసాదు, వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.


తహసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందిస్తున్న రైతు సంఘం, సిపిఐ నాయకులు

# ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎన్నికైన గుత్తి విద్యార్థి ఆసిఫ్

**గుత్తి, నవంబర్ 10:**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో బీబీఏ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ విద్యాభ్యసిస్తున్న ఎస్ మహమ్మద్ ఆసిఫ్ ఎస్కే యూనివర్సిటీ ఫుట్‌బాల్ జట్టుకు ఎన్నికయ్యాడు. గుంతకల్ పట్టణంలో ఎస్ఎస్‌జిఎస్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఫుట్‌బాల్ పోటీలలో ప్రతిభ కనబరచి ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎన్నికయిన మహమ్మద్ ఆసిఫ్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి, సీఈవో ఏ శ్రీరాములు, పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాల డాక్టర్ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, సీఈఓ, పిఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో విజయం సాధించడానికి కృషి చేసిన కళాశాల పిడి కే. రవికుమార్‌ను అభినందించారు. ప్రతి విద్యార్థి క్రీడలలో పాల్గొనాలని , తద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎస్కే జట్టుకు ఎన్నికైన విద్యార్థికి శాలువా కప్పి సన్మానం చేసి నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా పీటి రవికుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీకి ఎంపికైనటువంటి విద్యార్థి సౌత్ జోన్ యూనివర్సిటీ క్రీడలలో భాగంగా కేరళ కాలికట్ యూనివర్సిటీలో నిర్వహించే పోటీలలో పాల్గొంటారన్నారు. అందులో కూడా విజయం సాధించాలని పేర్కొన్నారు. మహమ్మద్ ఆసిఫ్ మాట్లాడుతూ తనను ప్రోత్సహించిన కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.


యూనివర్సిటీ జట్టుకి ఎంపికైన విద్యార్థిని అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం


పాల్గొన్న విద్యార్థులు

# డిఆర్ఎంతో ఎమ్మెల్యే, ఎంపీ సమీక్ష సమావేశం

**గుత్తి, నవంబర్ 10:**
గుంతకల్ డివిజన్‌లో నెలకొన్న వివిధ సమస్యలపై గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్‌తో సోమవారం గుమ్మనూరు జయరాం, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. గుంతకల్లు పట్టణం డిఆర్ఎం కార్యాలయంలో రైల్వే డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తాతో సమావేశమై గుంతకల్లు నియోజకవర్గంల నెలకొన్న పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే


డిఆర్ఎంతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎంపీ అంబిక, ఎమ్మెల్యే జయరాం


డిఆర్ఎంతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపీ అంబిక, ఎమ్మెల్యే జయరాం

గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గుంతకల్లు పట్టణం నిత్యం రద్దీగా వుండే ప్రాంతం అని, కసాపురం, శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దర్శనార్థం వేలాది మంది భక్తులు వస్తుంటారన్నారు. కసాపురం అండర్ బ్రిడ్జ్ పనులు త్వరగా ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసి ట్రాఫిక్ సమస్య తగ్గించాలని సూచించారు, ధర్మవరం గేట్ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తు కోసమే కోటి సంతకాల సేకరణ

## వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ బొంబాయి రమేష్ నాయుడు..

**యాడికి. నవంబర్ 10 :**
ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వైసిపి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టినట్లు వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ నెంబర్ బొంబాయి రమేష్ నాయుడు తెలిపారు. సోమవారం యాడికి చెన్నకేశవ స్వామి ఆలయం ఎదురుగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేటీకరణ చేసెందుకు చేస్తున్న చర్యలు ఆలోచనలు ఉపసంహరించు కోవాలన్నారు. గత ప్రభుత్వంలో పేద విద్యార్థులు పెద ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని దూర దృష్టితో నిర్మించిన మెడికల్ కళాశాలలను అప్పణంగా ప్రవేట్ పరం చేసి దండు కోవాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం ఆగడాలను అడ్డుకొని పేద విద్యార్థులకు పేద ప్రజలకు అండగా నిలుస్తూ వివిధ రూపాల్లో నిరసనా కార్యక్రమాలకు జననేత జగనన్న శ్రీకారం చుట్టారన్నారు. అందులో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఒక్కటి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా మద్దతు కోరుతూ కోటి సంతకాలు సేకరణ చేపట్టామన్నారు. కూటమి ప్రభుత్వ ఆగడాలను


కాటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాట్లాడుతున్న బొంబాయి రమేష్ నాయుడు

అడ్డుకొని పేద విద్యార్థులను, ప్రజలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త ,ప్రతి పౌరుని పై ఉందన్నారు. పిల్లల భవిషత్తు కోసం ఎల్లప్పుడూ పోరాడతాం అని తెలియజేశారు. ఎంపీటీసీ సభ్యులు, వార్డ్ సభ్యులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన, ప్రసాద్ రెడ్డి , పేరం చలపతి రెడ్డి, ఎంపీటీసీ రామ్మోహన్, అవుకు నాగరాజు, చౌదరి, శ్రీరంగా రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


యాడికిలో బొంబాయి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టిన దృశ్యం

# ఇంటింటా ఆత్మ నిర్భర్ భారత్ ప్రచారం

## బిజెపి నాయకులు..

**యాడికి. నవంబర్ 10 :**
ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ఆదేశాల మేరకు సోమవారం యాడికిలో ఇంటింటా ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు వద్ది రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగం అంకాల రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాప్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, శేషానందరెడ్డి, చెన్న రంగనాయకులు,గునిశెట్టి సంజీవ


యాడికిలో ఇంటింటా ఆత్మ నిర్భర్ భారత్ ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు


యాడికిలో ఇంటింటా ఆత్మ నిర్భర్ భారత్ ప్రచారం చేస్తున్న బిజెపి నాయకులు

రాయుడు , పివి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ స్వదేశీ వస్తువులు వినియోగించి చేతి వృత్తుల వారిని ప్రోత్సహించాలని అన్నారు. మన దేశంలో తయారైన వస్తువులన వినియోగించి ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. దేశ అభివృద్ధి ప్రతి పౌరుడు తోడ్పడాలని తెలిపారు. అంకల్ రెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్పంతో ప్రతి పౌరుడు అభివృద్ధితో భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా దేశీయ ఉత్పత్తులను వినియోగిస్తూ స్వదేశీ వస్తువులను ప్రోత్సహించడానికి ఇంటింటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ షాపులు, ఇళ్లకు స్టిక్కర్ అతికించి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళీకృష్ణ, గుండా కృపాకం, పొట్టి గంగాధర్, చింత చౌడయ్య, పండు లక్ష్మీదేవి, డి రంగస్వామి, జక్కా రామయ్య, శ్రీనివాసు రెడ్డి, అజయ్ కుమార్ కుమార్ రెడ్డి, గడ్డం రాజేష్, రమేష్ వెంకటరామిరెడ, కంబగిరి రాముడు, తిరుమలరెడ్డి, జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతకల్లులో ది గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు బ్రాంచ్ ప్రారంభం

## ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ..
## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..

**గుత్తి, నవంబర్ 10:**
గుంతకల్లు పట్టణంలో ది గుత్తి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ ఐదవ బ్రాంచ్‌ను సోమవారం ప్రారంభించారు. జరిగింది. శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం, పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, మాజీ శాసనసభ్యులు కొట్రికే మధుసూదన్ గుప్తా , మాజీ శాసనసభ్యులు జితేంద్ర గౌడ్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుంతకల్లు పట్టణం రైల్వేస్టేషన్ రోడ్డులో



గుంతకల్లులో దిగుత్తి కోపరేటివ్ టౌన్ బ్యాంకు బ్రాంచ్ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీ అంబిక



గుంతకల్లులో దిగుత్తి కోపరేటివ్ టౌన్ బ్యాంకు బ్రాంచ్ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాం

ఏర్పాటుచేసిన బ్యాంకు ఐదవ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. గుత్తి టౌన్ బ్యాంక్ చైర్మన్ అబ్దుల్ జిలాన్ ప్రత్యేక ఆహ్వానం మేరకు నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఎంతో చరిత్ర కలిగిన ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ ఐదవ బ్రాంచ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. గుత్తి టౌన్ బ్యాంక్‌లో వివిధ రూపాలలో తక్కువ వడ్డీతో రుణాలు లభిస్తాయన్నారు. కాబట్టి ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సగర ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఆనంద్ రాజ్

**కనేకల్, నవంబర్ 10:**
ఆంధ్రప్రదేశ్ సగర ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా కనేకల్ టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజును ప్రభుత్వం సోమవారం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఆనందరాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన బాధ్యతను తన సొంత పనులకు వినియోగించకుండా ప్రజల కోసం పాటుపడి ప్రజల సేవలను నిరంతరం ఉంటానని ప్రజలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. నేల విడిచి సాము చేయనని ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటాను అన్నారు.కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకి,నాయకులకు టిడిపి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. అలా గుర్తించి ఇచ్చిన ఈ పదవికి వన్నెతెస్తానని ఆయన తెలిపారు. ఈ పదవి నా బాధ్యతను మరింత పెంచిందని అందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.




స్పెషల్ డ్రైనేజ్ పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి

# డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**తాడిపత్రి, నవంబర్ 10:**
పట్టణంలోని యల్లనూరు రోడ్డు సమీపంలోని బైపాస్ రోడ్ నందు సోమవారం డ్రైనేజీ పనులను శాసనసభ్యులు జేసీ అష్మిత్ రెడ్డి పరిశీలించారు. గుజరాత్ నుంచి వచ్చిన స్పెషల్ డ్రైనేజీ టీం చేస్తున్న డ్రైనేజి పనులను ఎమ్మెల్యే జెసి అష్మిత్ రెడ్డి పరిశీలించారు.


సమస్యలని తెలుసుకుంటుంటున్న ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి

# పట్టణంలో పర్యటించిన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

**తాడిపత్రి, నవంబర్ 10:**
తాడిపత్రి పట్టణంలోని కృష్ణాపురం రోడ్లలో సోమవారం శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి పర్యటించారు. వార్డులో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వరమే సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమలో తాడిపత్రి పట్టణ టీడీపీ, జనసేన బీజేపీ, నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు, పాల్గొన్నారు.

# డిప్ పరికరాలు దగ్ధం

**యాడికి, నవంబర్ 10 :**
యాడికి మండలం చింత్రాయపల్లి గ్రామంలోని వైసీపీ కార్యకర్త జక్కిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుమారుడు జక్కిరెడ్డి మధుసూదన్ రెడ్డి తోట వద్ద ఉన్న డ్రిప్ పైపులను గుర్తుతెలియని వ్యక్తులు దగ్ధం చేశారు. ఈమేరకు బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశారు.


టిప్ పైపులను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన దృశ్యం

# నేటి నుండి రీ సర్వే గ్రామసభలు

## తహసిల్దార్ ప్రతాపరెడ్డి..

**యాడికి, నవంబర్ 10 :**
యాడికి మండలంలోని 14 పంచాయితీ పరిధిలోని గతంలో ఆరు గ్రామాలలో రైతు పొలాలలో రీ సర్వే నిర్వహించారు. ఆ గ్రామాలలో మంగళవారం నుండి బుధవారం వరకు ఆరు గ్రామాలలో రీ సర్వే గ్రామసభ నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. మంగళవారం కుందనకోట. ఓబులాపురం.రాయలచెరువు గ్రామాలలో బుధవారం ఎన్ తిమ్మాపురం. తూట్రాళ్లపల్లి. పుప్పాల. గ్రామాలలో జాయింట్ ఎల్ పి సర్వే నంబర్ కలిగే ఉన్న వాటిని విభజించడం సర్వే నంబర్లు ఒకరికి ఒకరి పడడం మార్పులు చేర్పులు కలిగి ఉన్న వాటిని సరిదిద్దడం తదితర భూమి సమస్యలపై పరిష్కారం ఈ గ్రామ సభలో జరుగును కనుక రైతులు ఆయా గ్రామాలలో గ్రామసభలో పాల్గొని భూ సమస్య పరిష్కరించుకోవాలని అధికారులు తహసిల్దార్ ప్రతాపరెడ్డి. రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ విజయ్. మండల సర్వే శేషసాయి కోరారు.

## దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్‌గా ఆనంద్ కృష్ణ

**శుభాకాంక్షలు తెలిపిన సమన్వయకర్త రంగస్వామి..**

**రోళ్ల, నవంబర్ 10 :**
రాష్ట్ర దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్‌గా మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ తరపున ఎం.ఆనంద కృష్ణకు అవకాశం కల్పించారు. జనసేన పార్టీలో చురుగ్గా పనిచేసిన ఆనంద్ కృష్ణ ని కూటమి ప్రభుత్వంలో దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ డైరెక్టర్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణకు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త టి.రంగస్వామి, జనసైనికులు శుభాకాంక్షలు తెలిపారు.



## 11న అమరాపురం మండల సర్వసభ్య సమావేశం

**ఎంపీడీవో రామారావు..**

**అమరాపురం, నవంబర్ 10:**
అమరాపురం మండల సర్వసభ్య సమావేశం ఈనెల 11న 10.30 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామారావు పేర్కొన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, మార్కెట్ యార్డ్ అధ్యక్షులు, ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు కో ఆప్షన్ సభ్యులు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు,, మండలంలోని అధికారులు సమావేశానికి తప్పక హాజరుకావాలని ఎంపీడీవో రామారావు కోరారు.



## కుక్కల దాడిలో జింక మృతి

**బత్తలపల్లి, నవంబర్ 10 :**
నీళ్ల కోసం వచ్చిన జింక గ్రామ సింహాలు దాడి చేయడంతో మృత్యువాత పడింది.వివరాలు గంటాపురం గ్రామంలోని జాస్తి వెంకటేశు పొలంలోకి నీరు సేవించేందుకు జింక వచ్చింది. దీనిని గమనించిన గ్రామసింహాలు వెంటనే దాని వెంట పడ్డాయి. పొలం చుట్టూ కంచె ఉండడంతో గర్భవతిగా ఉన్న జింక కంచెను ఎగరలేకపోయింది దీంతో ఆయాసంతో గ్రామసింహాలకు చిక్కి మృతి చెందింది. సమాచారం అందుకున్న అసిస్టెంట్ ఫారెస్టు ఆఫీసర్ గిరీష్, బీట్ ఆఫీసర్ అక్కులప్ప, బత్తలపల్లి ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి అక్కడికి చేరుకున్నారు. ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు మృతి చెందిన జింకకు పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం పారెస్టు అధికారులు మృతదేహాన్ని కాల్చివేశారు.


మృతి చెందిన జింకను పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు, ఏఎస్ఐ, ఏడి

## దర్గా అభివృద్ధికి విరాళం

**పులివెందుల డిఎస్పి మురళీ ..**

**తలుపుల, నవంబర్ 10 :**
స్థానిక కుమ్మరి పేటలోని శ ర్ఫదీన్ బాబా దర్గా అభివృద్ధికి పులివెందుల డిఎస్పి మురళీ నాయక్ తన వంతు సాయంగా 10 వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు సోమవారం ఆయన దర్గాను సందర్శించి కమిటీ సభ్యులతో మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన 30 సంవత్సరాల క్రితం తాను తలుపులలో చదువుకున్నానని అప్పటి జ్ఞాపకాలను స్థానికులతో పంచుకున్నారు. తాను చదువుకున్న రోజుల్లో స్వామి వచ్చిందంటే పిల్లలంతా ఎంతో సంబరంగా ఉండేవారు అన్నారు మూడు రోజులు పాటు జరిగే ఉత్సవాలలో తాము ఉల్లాసంగా పాల్గొనే వాళ్ళ మన్నారు. దర్గాలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించి. వంద బస్తాల సిమెంట్టిస్తానని హామీ ఇచ్చారు. జనవరీలో జరిగే ఉరుసు ఉస్తవాలకు తప్పకుండా వస్తానని చెప్పారు.

## శ్రీ ఈరలింగేశ్వర స్వామికి కార్తీక మాస పూజలు

**అమరాపురం, నవంబర్ 10:**
మండల పరిధిలో తముడేపల్లి పంచాయితీ గౌడనకుంట గ్రామంలో వెలసిన శ్రీ కేంచమాంబా దేవి ఆలయములో శ్రీ ఈర లింగేశ్వర స్వామి కి కార్తీక మాసం సందర్భంగా అర్చకులు చిదానంద స్వామి అభిషేకం రుద్రాభిషేకం, కుంకుమార్చన,, వివిధ రకాల పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు తెచ్చిన పూలతో స్వామివారిని అలంకరణ చేశారు. భక్తాదులకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి స్వామివారిని దర్శించుకోవడానికి తరలివచ్చారు.



# గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి

**పంచాయతీ నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ..**

**అగళి, నవంబర్ 10 :**
గ్రామాల సమగ్రాభివృద్ధికి కృషి చేద్దాం అని ఎమ్మెల్యే టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అగళి మండలం నరసంబూది పంచాయతీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నుంచి ఇప్పటివరకు మంజూరైన నిధులు పనుల గురించి చర్చించారు. భవిష్యత్తులో ఆ గ్రామ పంచాయతీలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించి ఒక్కొక్క గ్రామపంచాయతీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు,ప్రభుత్వ కార్యాలయాల నుంచి గ్రామపంచాయతీ లో అవసరమున్న పనుల గురించి అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు, తెలుగుదేశం పార్టీ పటిష్టంగా బలపడేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు,గ్రామంలో ఉన్న నాయకులు కార్యకర్తలు కలిసిమెలిసి పని చేసుకోవాలి అన్నారు. ఏవైనా ఇతరత్రా సమస్యలుంటే తన దృష్టికి గాని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్,మండల కన్వీనర్ తిప్పేస్వామి,సింగల్ విండో అధ్యక్షులు కుమార్ స్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచప్పయాదవ్,మాజీ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప, సీనియర్ టిడిపి నాయకులు ఆర్ ఆర్ రీజెన్సీ అధినేత మాజీ మండల కన్వీనర్ గోవిందప్ప, మాజీ కోఆప్షన్ సభ్యులు రంగప్ప, సీనియర్ నాయకులు ఓదారంగప్ప, దాసప్ప, గోవిందప్ప, తూ బినకుంట సీనప్ప,క్లస్టర్ బూత్ యూనిట్ గ్రామ కమిటీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


నరసంబూధి గ్రామం టిడిపి కార్యకర్తలను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.పాల్గొన్న నాయకులు కార్యకర్తలు

# సమాజ సేవ చేయడం అదృష్టం

**పులివెందుల డి.ఎస్.పి మురళీ నాయక్..**

**తలుపుల, నవంబర్ 10:**
యువకులు సమాజసేవ చేయడానికి ముందుకు రావడం సమాజ సేవ చేయడం ఎంతో అదృష్టమని పులివెందుల డిఎస్పి మురళీ నాయక్ పేర్కొన్నారు. మంగళవారం తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మదర్ థీరిసా రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టికాహారం అందించే కార్యక్రమానికి పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్సల నిమిత్తము వచ్చిన దాదాపు 130 మంది గర్భిణీ స్త్రీలకు రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగింది. ట్రస్ట్ సభ్యులు.ఆహ్వానం మేరకు డి.ఎస్.పి తలపులకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విద్యాభ్యాసం తలుపుల లోనే కొనసాగిందని స్థానిక ప్రభుత్వ వసతి గృహంలో ఉండి తాను ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువు కున్నానని తెలియజేశారు . అలాగే తన సొంత నిధులతో సామాజిక బాధ్యతగా సమాజ సేవ చేస్తున్న ఫ్రెండ్స్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మన్యూర్ను ఆయన అభినందించారు. ఈ ట్రస్ట్ ఎంతో అభివృద్ధి చెందాలని మంచి మనసుతో కార్యక్రమాలు చేస్తున్న యువతను అభినందించి ప్రోత్సహించాలని ఆయన కోరారు అనంతరం తన వంతు సాయంగా ట్రస్టుకు పదివేల రూపాయలు నగదును అందజేశారు అలాగే చికిత్స నిమిత్తం వచ్చిన 130 మంది గర్భిణీ స్త్రీలకు స్వయంగా డిఎస్పి భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ స్థాపకులు మనసులు మాట్లాడుతూ తాను సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పని చేస్తున్నానని తన కొచ్చే వేతనం లో 30% సామాజిక సేవకు టెస్టు ద్వారా ఖర్చు చేస్తూ ముందుకు వెళుతున్నానని తెలియజేశారు అలాగే పాము పిలవగానే వచ్చిన కార్యక్రమానికి విచ్చేసిన డిఎస్పి మురళి నాయక్ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కటారి ఆశ్రిత, స్థానికులు ప్రభు, బొమ్మ జయచంద్ర, రాజారెడ్డి ,ఎద్దుల రాముడు, కళ్యాణ్ కుమార్, మురళి ఆచారి, ఆంజనేయులు, రంగారెడ్డి వైద్య సిబ్బంది తోపాటు పలు వురు గర్భిణీలు పాల్గొన్నారు.


పులివెందుల డిఎస్పి మురళీ నాయక్‌ను సన్మానిస్తున్న దృశ్యం


గర్భిణీలకు భోజనం వడిస్తున్న డీఎస్పి మురళీ నాయక్

## బత్తలపల్లిలో మిస్సింగ్ కేసు నమోదు

**బత్తలపల్లి, నవంబర్ 10 :**
బత్తలపల్లిలోని పాత పోస్టాఫీసు వద్ద నివాస ముంటున్న సూర్యనారాయణ భార్య బిల్లే రాధమ్మ ఆదివారం సాయంత్రం నుంచి కనిపించకుండా పోయిందని సోమవారం భర్త ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రాధమ్మ ఆదివారం సాయంత్రం తాడిపత్రి రోడ్డులోని తన కిరాణా అంగడి వద్ద నుంచి ట్రైలర్ షాపు వద్దకు వెలుతున్నట్లు తన భర్తకు చెప్పి వెళ్లిన తర్వాత ఎంతసేపటికి ఇంటికి రాలేదన్నారు. దీంతో సూర్యనారాయణ అతని బంధువులు, గ్రామంలోనూ, చుట్టుపక్కల ప్రాంతాలు వెతికినప్పటికీ ఆమె ఆచూకీ తెలియలేదన్నారు. దీంతో సోమవారం బత్తలపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.




# పేదల ఆరోగ్య హక్కును కాపాడే శబ్దబాణంలా మారాలి

**మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు..**
**వైఎస్ఆర్సిపి జిల్లా అధికాం ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి..**
**మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామి రెడ్డి ..**

**బత్తలపల్లి, నవంబర్ 10 :**
మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య భారం అవుతుందని, పేదల ఆరోగ్య హక్కును కాపాడే శబ్ద బాణంలా మారాలని వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లింగారెడ్డిపల్లి సంజీవపురం, అనంతసాగరం గ్రామాల్లో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని పార్టీ నేతలు కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు ప్రవేటీకరణ జరిగితే రూ.1లక్ష నుంచి రూ.1.5 లక్షల ఫీజు చెల్లించే వైద్య విద్యార్థులు కోటి రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. చంద్రబాబు సర్కార్ పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేస్తోందని మండిపడ్డారు. అంతకు ముందు ఆయా గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కళాశాలలు ప్రవేటీరణ చేస్తే ఎదురయ్యే సమస్యలను ప్రజలకు వివరించి సంతకాలు సేకరించారు. ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో లింగారెడ్డిపల్లికి చెందిన నాయకులు గుర్రం నరసింహారెడ్డి, బొంతల నారాయణస్వామి ముదగ ఈశ్వరయ్య, గంగాదర్, బొంతల శివయ్య, రాఘవేంద్ర, గంగన్న, చిత్రా ఈశ్వరయ్య , పోతలయ్య. దనకొండ, కె.ఈశ్వరయ్య, వీరనారప్ప, సాయి, చెడిపోతుల గంగన్న, ఈశ్వరయ్య, ప్రకాష్,ఆదెప్ప, శివలింగం, నాగరాజు, సర్దార్, అనంతసాగరంలో నాగరాజు, పోతులయ్య, కాటమయ్య.. సంజీవపురంలో మాజీ సర్పంచు ముల్లగూరు సంజీ వునాయుడు వెంకటప్ప, బ్రహ్మ. బాలన్న, శేషప్ప, కె. ఈశ్వరయ్య, వెంకటరంగారెడ్డి బండి వీదనారప్ప తదితరులు పాల్గొన్నారు.


అనంతసాగరంలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహిస్తున్న మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరాంరెడ్డి


లింగారెడ్డి పల్లెలో కోటి సంతకాల కార్యక్రమం నిర్వహిస్తున్న జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి



లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు

## సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

**ఎమ్మెల్యే రాజు..**

**రోళ్ల, నవంబర్ 10 :**
మడకశిర పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు లబ్ధిదారులకు సోమవారం పంపిణీ చేశారు. మడకశిర .నియోజకవర్గానికి చెందిన 58 మందికి రూ. 18,53698. రూపాయలు మంజూరు కావడంతో పేదలకు అందజేశారు. పేదలకు సీఎం సహాయనిది ఎంతో దోహదం చేస్తుందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్నారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు జడ్పిటిసి సభ్యులు కౌన్సిలర్లు,టీడీపీ నాయకులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.


ఎస్ఐ సుమంత్‌ను సన్మానిస్తున్న టిడిపి నేతలు

## ఎస్ఐ సుమంత్‌కు సన్మానం

**మాజీ ఎంపీపీ బసవరాజు, మాజీ సర్పంచ్ శివలింగప్ప..**

**అగళి, నవంబర్ 10 :**
ఎస్సై సుమంత్‌ను సోమవారం టిడిపి నేతలు మాజీ ఎంపీపీ బసవరాజు, మాజీ సర్పంచ్ శివలింగప్ప ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో గత నాలుగు రోజుల క్రితం ఎస్సైగా సుమన్ పదవి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా సోమవారం ఎస్ఐ ను మర్యాద పూర్వకంగా కలసి పూలమాలలు వేసి శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బసవరాజు, మాజీ సర్పంచ్ శివలింగప్పతో పాటు సింగల్ విండో డైరెక్టర్ శివప్ప,ఆలూడి ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.


గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంఇఓ శ్రీధర్

## సమ్మేటివ్ అసెస్మెంట్ -1 పరీక్షలు ప్రారంభం

**పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంఇఓ శ్రీధర్ ..**

**రోళ్ల, నవంబర్ 10 :**
సమ్మేటివ్ అసెస్మెంట్ -1 పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమైనాయి. ఈ సందర్భంగా మండలంలోని రత్నగిరి ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల పరీక్ష కేంద్రాలను ఎంఇఓ శ్రీధర్ పరిశీలించారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు తగినన్ని డెస్కులు, గదులను కేటాయించాలని, ఏరోజుకారోజు జరుగుతున్న పరీక్షలకు పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఇన్విజిలేషన్ విధులను కేటాయించాలన్నారు. ప్రతిరోజు ఇన్విజిలేషన్‌కు హాజరైన ఉపాధ్యాయులకు సంబంధించిన వివరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాయడానికి తగిన విధంగా వెంటిలేషన్ ఉండేటట్లు తరగతి గదులను సన్నద్ధం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఎవరూ కూడా మట్టిలో కానీ చెట్ల కింద కానీ పాఠశాల బయట గాని కూర్చొని పరీక్షలు రాయకూడదని తరగతి గదిలోనే కేటాయించిన డెస్కులోనే కూర్చొని పరీక్షలు రాసేటట్లు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకవేళ తగినన్ని డెస్కులు అందుబాటులో లేకపోతే అప్పుడు మాత్రమే వరండాలో కూర్చోబెట్టి పరీక్షలను రాయించాలన్నారు.అదేవిధంగా సమయపాలన పాటిస్తూ ఏ రోజుకు ఆరోజు జరుగుతున్న పరీక్షలను వాటి ప్రశ్న పత్రాలను జాగ్రత్తగా తీసుకువచ్చి పరీక్షలను నిర్వహించాలి పరీక్షల నిర్వహణలో ఎటువంటి లోపాలకు తావు ఇవ్వకుండా నిర్వహించాలని తెలియజేశారు.

## వ్యవసాయ పరికరాలు దొంగలిస్తున్న వ్యక్తి అరెస్టు

**బత్తలపల్లి, నవంబర్ 10 :**
ఇంటి ముందు ఉన్న వ్యవసాయ పరికరాలను దొంగిలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు బత్తలపల్లి ఎస్ఐఐ సోమశేఖర్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి వివరించారు. మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన తరిగోపుల భాస్కర్ నాయుడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం చేసుకుంటున్నాడు. వ్యవసాయం తో పాటు ట్రాక్టర్ బాడుగలకు వెళ్లేవాడన్నారు. అనంతపురంలో కొత్తగా రొటవేటర్ను రూ.1.47.000లుకు కొనుగోలు చేసి తన ట్రాక్టర్ ఇంజన్కు తగిలించుకొని ఇంటి ముందర పెట్టి ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రొటవేటర్ను దొంగలించినారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విచారణలో అదే గ్రామానికి చెందిన తరిగోపుల లోకేష్ చెడు అలవాట్లుకు బానిసై డబ్బులు సులభంగా సంపాలించాలని భాస్కర్ నాయుడు ఇంటి ముందర దొంగలించి మండలంలోని సంజీవపురం గ్రామానికి చెందిన అనిల్ తోటలో దాచిపెట్టి అమ్మడానికి వెలుతుండగా బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ ఈదుల ముష్టురు క్రాస్ వద్ద లోకేష్ ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసు లేదనలో ప్రతిభ కనబర్చిన కానిస్టేయిల్స్ సుదర్శన్ నాయుడు, అనిల్ కుమార్ లను ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఐ నాగ ప్రసన్న, ఎఎస్ఐ సోమశేషన్ మూర్తి, హెడ్ కానిస్టేయిల్ నల్లప్ప,కానిస్టేబుల్స్ శివ ప్రసాద్, నరేష్ లు పాల్గొన్నారు.


పట్టుబడిన నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై సోమశేఖర్ సిబ్బంది

# దళితుల భూములు అన్యాక్రాంతం చేసిన వీఆర్వోపై చర్యలు తీసుకోండి

**పెద్దకడబూరు, నవంబర్ 10 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో దళితుల భూములను అన్యాక్రాంతం చేసిన మాజీ వీఆర్వో మహబూబ్ పటేల్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలంటూ సోమవారం ఆదోనిలో సబ్ కలెక్టర్ కార్యాలయం నందు బాధితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాదిగ మల్లెమ్మ, మాదిగ అబ్రహం, మాదిగ చిన్నన్న, చంద్రన్న, పక్కిరప్ప, బుల్లి తిక్కన్న మాట్లాడుతూ 1994 సంవత్సరంలో అసైన్మెంట్ కమిటీ ద్వారా తమకు భూమి లేదని ప్రభుత్వం సర్వే నెంబర్ 514 లో భూమి పంచి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో మేము అప్పటి నుంచి భూమిని సాగు చేస్తూ ఉన్నామన్నారు. మాజీ వీఆర్వో మహబూబ్ పటేల్ వచ్చి మీకు ఇంకా ప్రభుత్వం పట్టాలు మంజూరు చెయ్యలేదని, సాగుబడి కొన్ని రోజులు చెయ్యెద్దని, ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన తర్వాత సాగులోకి వెళ్లాలని మమ్మల్ని మభ్యపెట్టి మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములను పెద్ద రైతులకు అమ్మారని తెలిపారు . మా పట్టాలు క్యాన్సిల్ చేసి వారి పేర్లమీద పట్టాలు ఇచ్చి వారిని సాగులోకి పంపడం జరిగిందన్నారు. ప్రభుత్వ అసైన్మెంట్ కమిటీ తీర్మానం ప్రకారం ఎవరికైతే భూమిని కేటాయించిందో వాళ్లకే ఆ భూమి చెందాలి కానీ మాజీ వీఆర్వో మహబూబ్ పటేల్ ప్రభుత్వాన్ని, అసైన్మెంట్ కమిటీని మోసం చేసి భూమిని అన్యాక్రాంతం చేశారని ఆరోపించారు. కావున ఉన్నతాధికారులు స్పందించి పేదలను, ప్రభుత్వాన్ని మోసం చేసిన మాజీ వీఆర్వో మహబూబ్ పటేల్ పై క్రిమినల్ మరియు చీటింగ్ కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించాలన్నారు. అలాగే ప్రభుత్వం తమకు కేటాయించిన భూమిని సాగు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వాలని కోరారు.



మాజీ వీఆర్వోపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# పన్నులు త్వరితగతిన వసూలు చేయాలి

## ఆదోని డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణ రెడ్డి ..

**పెద్దకడబూరు, నవంబర్ 10 :**
గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం అధికారులు త్వరితగతిన పన్నులు వసూలు చేయాలని ఆదోని డివిజనల్ అభివృద్ధి అధికారి బాలకృష్ణ రెడ్డి ఆదేశించారు. సోమవారం పెద్దకడబూరు మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో డిప్యూటీ ఎంపీడీఓ జయరాముడు ఆధ్వర్యంలో స్వామిత్వ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇళ్లకు, ఖాళీ భూములకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను పూర్తి చేసి 9(2) నోటీసుల ప్రకారం అంగీకార పత్రాలు స్వీకరించి వాటిని గ్రామసభలో ఆమోదం తెలిపారు. అనంతరం గ్రామసభలో డివిజనల్ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ త్వరలో ప్రతి ఇంటికి ఆస్తి కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. స్వర్ణ గ్రామ పంచాయతీ పోర్టల్ లో ఆన్ లైన్ పన్ను అంచనాలు మరియు పన్ను, పన్నేతర వసూళ్ల ప్రగతిని సమీక్షించారు. పన్నులు, పన్నేతర వసూళ్లు తప్పనిసరిగా స్వర్ణ గ్రామ పంచాయతీ పోర్టల్ ద్వారా మాత్రమే ఆన్ లైన్ లో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



నౌలేకల్‌లో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

# పల్లె పల్లెకు విద్యార్థి బస్సులు సమయానికి నడపాలి

## డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు..

**ఆదోని, నవంబర్ 10:**
ఆదోని చుట్టుపక్కల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కాలేజి సమయానికి విద్యార్థి బస్సులు నడపాలని డిఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదోని ఎఓ వసుంధర కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ రాష్ట్ర కార్యదర్శి బాలు మాట్లాడుతూ ఆదోని ప్రాంతంలో చుట్టుముట్టు గ్రామాలనుంచి చదువుకోడానికి వేలాదిమంది విద్యార్థులు వస్తున్నారన్నారు. ఆదోని పట్టణానికి విద్యార్థులకు సమయానికి బస్సులు రాకపోవడంతో విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. సమయానికి విద్యార్థి బస్సులు రాకపోవడంతో ఒక క్లాస్ మిస్ అవుతున్నారు.. ఆదోని చుట్టుముట్టు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సమయానికి విద్యార్థి బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు గతంలోనే తెలియజేశామన్నారు. కానీ కొన్ని గ్రామాలకు విద్యార్థి బస్సులు సమయానికి రావడంలేదని చాలామంది గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఫిర్యాదు చేశారన్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు సమయానికి విద్యార్థి బస్సులు వచ్చే విధంగా చూడాలని అన్నారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆదోని బంద్‌కు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు నవీన్, వినీల్, నిఖిల్ ,రాజు ,మహానంది ,రవి అరవింద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఎస్ఎఫ్ నాయకులు

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

## టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి ..

**పెద్దకడబూరు, నవంబర్ 10 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని తారాపురం గ్రామానికి చెందిన తలారి నాగేష్ కు టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 25,614 చెక్కును సోమవారం పెద్దకడబూరు గ్రామంలో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని స్పష్టం చేశారు. పేద కుటుంబాల్లో ఎవరికైనా అనారోగ్యం సంభవిస్తే సీఎం సహాయ నిధి కింద ఆర్థిక సహాయం చేసి అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ మీ సేవ ఆంజనేయులు, చిన్నతుంబళం గ్రామ టౌన్ అధ్యక్షులు వీరేష్ గౌడ్, సొసైటీ డైరెక్టర్ గోనుమాను నరసన్న, నాయకులు హరిచంద్ర గౌడ్ పాల్గొన్నారు.


ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి

# ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

## పీపీపీ విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ..

**పెద్దకడబూరు, నవంబర్ 10 :**
రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటామని హులికన్వి గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ, ఉప సర్పంచ్ తిమ్మప్ప, కంబళదిన్నె గ్రామ వైసీపీ నాయకులు ఈరన్న, భీమన్న, చిన్న బీమారాయుడు హెచ్చరించారు. సోమవారం పెద్దకడబూరు మండల పరిధిలోని హులికన్వి, కంబళదిన్నె గ్రామాలలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యనిర్వాహక మండల సభ్యులు పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పీపీపీ విధానాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ


హులికన్విలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు


కంబళదిన్నెలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్న వైసీపీ నాయకులు

సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 మెడికల్ తీసుకువచ్చి 7 కళాశాలలను పూర్తి చేశారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ కు ఎక్కడ మంచి పేరు వస్తుందేమోనని భయంతో పీపీపీ పేరుతో మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణకు శ్రీకారం చుట్టిందని మండిపడ్డారు. పీపీపీ విధానం ద్వారా పేదలకు వైద్య విద్యను, ఉచిత వైద్యాన్ని దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్రలు చేసుందని ఆరోపించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు డీలర్ తిమ్మప్ప, వెంకటేష్, హెబ్బటం ఈరన్న, కంబళదిన్నె గ్రామ నాయకులు కాశీం, గోపాల్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సాధికారత కోసం నిరంతరం కృషి

## దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ జి. నారాయణ స్వామి..

**ఎమ్మిగనూరు, నవంబర్ 10:**
దివ్యాంగుల సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తానని దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ జి. నారాయణ స్వామి అన్నారు. అనంతపురం అర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర దివ్యాంగుల సాధికారత ఫోర '(డిఈఎఫ్) అధ్యక్షులు బి సి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. శివశంకర్ అధ్యక్షతన వివిధ ప్రాంతాల నుంచి డిఈఎఫ్ కార్యవర్గ సభ్యులు దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ జి. నారాయణ స్వామిని కలిశారు. దివ్యాంగుల సమాజానికి సంబంధించిన అనేక ఇబ్బందులు, సమస్యలు, మౌలిక సదుపాయాలు, వసతులు కల్పన, హక్కులు, చట్టాలు, రాయితీ, రిజర్వేషన్లు, బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ , ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగ, ఉపాధి కల్పన అవకాశాలు, 5%రిజర్వేషన్, 2016-దివ్యాంగుల


దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ జి. నారాయణ స్వామిని కలిసిప దివ్యాంగులు

చట్టాల అమలు, సదరం బోర్డు లోని సాంకేతిక సమస్యల పరిష్కారం, కొత్త


దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ జి. నారాయణ స్వామిని సన్మానిస్తున్న దివ్యాంగులు

పెన్షన్లు, స్కూటర్స్, ఇళ్లు, ఇంటి పట్టాలు పంపిణీ తదితర అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దివ్యాంగుల ఆపద్భంధువుడిగా, ఒ వారధిలా సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తానని, దివ్యాంగులకు సంబంధించిన సామాజిక, సంక్షేమాభివృద్ధి అంశాల సాధన కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి వారితో ఒప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీరాములు, కమతం వెంకటేష్, ఎమ్మిగనూరు తాలుకా డిఈఎఫ్ అధ్యక్షులు శాకం వెంకటేశ్వర్లు, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం మండల కన్వీనర్స్, కో-కన్వీనర్స్ రామకృష్ణ, రంగన్న, భీమన్న, ఉసేని, నర్సింహులు మంత్రాలయం తాలుకా కన్వీనర్స్, కో-కన్వీనర్స్ ఎర్రిస్వామి, నాగరాజు, బసవరాజు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బసవన్న గుడి ప్రారంభోత్సవం

## వైకాపా జిల్లా అధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి ..

**కౌతాళం, నవంబర్ 10:**
కౌతాళం మండలం ఎరిగేరి గ్రామంలో శీ బసవేశ్వర స్వామి గుడి ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వైకాపా జిల్లా అధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు. వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. శ్రీ బసవేశ్వర స్వామికి పూజ కార్యక్రమం నిర్వహించారు. దేవాలయం పెద్దలు జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎరిగేరి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ సూర్య నారాయణరెడ్డి, నీలకంఠ రెడ్డి, సర్పంచ్ గోవిందు, కౌతాళం మండలం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ. అధ్యక్షులు దేశాయ్ ప్రహ్లాద ఆచారి, ఎమ్మెల్యే పిఎ వెంకటరామరెడ్డి , కౌతాళం సర్పంచ్ పాల్, దినకర్ ,వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, చక్కెర తిక్కయ్య


బసవన్న గుడని దర్శించుకున్న వై ప్రదీప్ రెడ్డి

సమద్ , హైస్కూల్ మాజీ చైర్మన్ వడ్డే రామ్ ,వడ్డే చిన్న హుసేని, వడ్డే అంజి, , సోషల్ మీడియా కన్వీనర్ ఖాదర్ లింగ, ఖలీల్ వడ్డే, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


ై ప్రదీప్ రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు. జిల్లా అధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి ఆలయం ప్రసాద్ అందజేసిన గుడి పెద్దలు

# అందెశ్రీకి అశ్రునివాళి

**ఆదోని, నవంబర్ 1:**
ప్రముఖ రచయిత, అభ్యుదయ కవి, గేయ రచయిత డాక్టర్ అంజశ్రీకి లలిత కళా సేవా సంస్థ, ఆంధ్రప్రదేశ్ ప్రజా ఆత్మగౌరవేదిక ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ప్రముఖ సాహితీవేత్త నల్ల రెడ్డి స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో నల్లారెడ్డి మాట్లాడుతూ అందెశ్రీ గొప్ప కవి, రచయిత అని కొనియాడారు. జయహే తెలంగాణ గీతాన్ని ఎంతో గొప్పగా రచించారని, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఇటీవల ఆయన సాహిత్యానికి ప్రభుత్వం కోటి రూపాయల పురస్కారం అందించిందన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందాలని, ఆశు కవిత్వంలో అందెశ్రీది అందవేసిన చేయి అన్నారు. గంగా సినిమాకు నంది పురస్కారం లభించిందన్నారు. 2014లో అకాడమీ యూనివర్సల్ గ్లోబుల్ ప్రైజ్, దాశరథి పురస్కారం, రావూరి భరద్వాజ సాహిత్య పురస్కారం, జానకమ్మ జాతీయ పురస్కారం, లోకనాయక్ పురస్కారాలు అందుకున్న గొప్ప సాహితీవేత్త అందెశ్రీ ఆకస్మిక మరణం సాహితీవేత్తలకు, కళాకారులకు, కళాపోషకులకు తీరని లోటు అన్నారు. ఇలాంటి గొప్ప కవులు సమాజానికి ఎంతో అవసరమన్నారు. అందెశ్రీ రచనలను సమాజానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆయన రచించిన మాయమైపోతున్నాడమ్మో మనిషన్నవాడు అన్న గేయం ఎంతో విశిష్టత సంతరించుకుందని,


అందెశ్రీకి నివాళులర్పిస్తున్న కళాకారులు

పాఠ్యపుస్తకాలలో కూడా ముద్రించడం అభినందనీయమని తెలియజేశారు. వీరి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రజాత్మ గౌరవ వేదిక అధ్యక్షులు భీమిరెడ్డి ,లలిత కళా సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ జి నల్లారెడ్డి, మనోహర్, లక్ష్మీకాంత్, సోము లింగ పాల్గొన్నారు.

# బసవన్న గుడిలో టిడిపి నేత చెన్న బసప్ప పూజలు

**కౌతాళం, నవంబర్ 10:**
మండలంలోని ఎరిగేరి గ్రామంలో శీ బసవేశ్వర స్వామి గుడి ప్రారంభోత్సవానికి జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సాధికారక సభ్యులు సిద్దు, మైనారిటీ నాయకులు అబ్దుల్ రెహమాన్, ఎరిగేరి గ్రామ పెద్దలు బసవరాజ్. ఏసీ వీరేష, రమేష, ,భీమయ్య, పుగ్గి నాగ తదితర నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు


చెన్న బసప్పకు సన్మానం చేసిన నాయకులు

# ప్రజా దర్బార్‌లో వినతి పత్రం

## విద్యా కమిటీ చైర్మన్ మున్నా ..

**ఎమ్మిగనూరు, నవంబర్ 10:**
ఇటీవల కురిసిన అకాల వర్షానికి ఏపీ ఆర్ఎస్ గర్ల్స్ బనవాసి' రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో కొన్ని చెట్లు నేలకొరిగాయిని, వాటిని వెంటనే తొలగించాలని విద్య కమిటీ చైర్మన్ మున్నా ప్రజా దర్బార్‌లో వినతి పత్రం అందించారు.ఎమ్మిగనూరు తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఈ మేరకు ఆయన వినతిపత్రం అందించారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి ఏపీ ఆర్ఎస్ గర్ల్స్ బనవాసి' రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో కొన్ని చెట్లు నేలకొరిగాయిని, వాటిని తొలగించాలని ఫారెస్ట్ ఆఫీసర్ అధికారులను ఎస్ఎంసి కమిటీ సభ్యులు కోరామన్నారు. అయితే వారు స్పందించకపోవడంతో ఎమ్మిగనూరు తహసీల్దార్ శేషఫణిని స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ మహబూబ్ పాషా, ఎంఈఓ ఆంజనేయులుతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంబేద్కర్, ప్రసాద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

# సి.యం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

## టిడిపి ఉపాధ్యక్షులు చెన్న బసప్ప ..

**కౌతాళం, నవంబర్ 10:**
కౌతాళం మండలం కుంటనహాలు గ్రామంలో రుద్రగౌడ్ అనారోగ్యంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందారు . వారికి సంబంధించిన మెడికల్ ఖర్చులకు సంబంధించి దాదాపు 1,58,375 రూపాయలు సి.యం రిలీఫ్ ఫండ్‌ను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న బసప్ప, రుద్రగౌడ్ కుమారుడు అరుణ్‌కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌతాళం టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్, దమ్ములదిన్నె సర్పంచ్ రమేష్ గౌడ్, కుంటనహాలు మాజీ సర్పంచ్ దొడ్డన గౌడ్ , సిద్దు , మంజునాథ్, రాజాబాబు, సోమన్న, భీమయ్య ,కోడిగుడ్ల రామాంజి, పూగ్గి నాగప్ప, తదితరులు పాల్గొన్నారు


చెక్కు అందిస్తున్న నేతలు

# రెయిన్ బో పాఠశాలను సీజ్ చేయాలి

**ఎమ్మిగనూరు, నవంబర్ 10:**
నందవరం మండలంలో ఉన్న రెయిన్ బో పాఠశాలను సీజ్ చేయాలని ఆర్‌పిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది, ఆర్‌యూఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ జిల్లా కలెక్టర్ సిరికి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెయిన్ బో పాఠశాలకు ప్రభుత్వం నుంచి సరైన అనుమతులు లేవని, ముఖ్యంగా పాఠశాల మీద నుండి విద్యుత్ తీగల వెళ్తున్నా తొలగించడం లేదన్నారు. పాఠశాల రేకుల షెడ్లులో నిర్వహించడం వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. వర్షాలు , ఈదురు గాలులు వస్తే విద్యుత్ తీగలు రేకుల షెడ్లు తాకి పెద్ద ఎత్తున ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యార్థులను ఇరుకు గదులలో రేకులు షెడ్లు కింద కూర్చోబెడుతున్నారన్నారు. ా పాఠశాలలో 400 మంది విద్యార్థుల ఉంటే కేవలం నాలుగు మరుగుదొడ్లు మాత్రమే ఉన్నాయన్నారు. పాఠశాలల బస్సులకి ఫిట్నెస్ లేదని, ఆటోలు, వ్యానులో విద్యార్థులను తరలిస్తున్నారన్నారు. సరైన వసతులు లేకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులు నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై గతంలో విద్యాధికారులకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. దీంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించి డీఈవో, విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి టీజీ భరత్

# కర్నూలులో హైకోర్టు బెంచ్‌కు భూ సేకరణ కోసం చర్యలు

*మంత్రి టీజీ భరత్ ..*

**ఆదోని నవంబర్ 10:**
కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి ఆయన దృష్టి కూడా తీసుకురావడం జరిగిందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ఏ. సిరి, జాయింట్ కలెక్టర్, భూసేకరణకు సంబంధించిన ఆయా శాఖల అధికారులు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. విదేశా పర్యటనలో ఉన్నప్పుడు కూడా సమయం దొరికిన వెంటనే హైకోర్టు బెంచ్ విషయాన్ని ముఖ్యమంత్రితో మాట్లాడడం జరిగిందని అందువల్ల భూసేకరణ కార్యక్రమానికి తీసుకున్నవలసిన చర్యలను అధికార యంత్రాంగం త్వరితగతిన తీసుకోవాలని అధికారులను కోరారు. కర్నూల్ లో హైకోర్టు బెంచ్ రావడం వల్ల రాయలసీమ ప్రాంతానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కాబట్టి కర్నూల్ లో హైకోర్టు బెంచ్ ఎక్కడో ప్రజలకు దూరంగా ఉండకుండా పట్టణం మధ్యలోనే ఉండే విధంగా చర్యలు తీసుకుంటే ప్రజలు అనుకూలంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ఆదోనిని జిల్లా చేయాలి

*టిడిపి నేతలు..*

**ఆదోని నవంబర్ 10:**
ఆదోనిని జిల్లా చేయాలని, ఆదోని మండలాన్ని నాలుగు మండలాలు చేయాలని టిడిపి నేతలు కోరారు. ఈ మేరకు జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర మంత్రివర్యులు డా. నిమ్మల రామానాయుడును టీడీపీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు , రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప , రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ అరేకల్లు రామకృష్ణ కలిసి ఆదోని అభివృద్ధి అంశాలపై చర్చించారు. చిన్నగోనెహల్, అలసందిగుత్తి గ్రామాలను విడిగా పంచాయతీలుగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అరేకల్ గ్రామంలో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం - గర్ల్స్), మైనారిటీ ఐటీఐ రెసిడెన్షియల్ కాలేజ్, ఉర్దూ జూనియర్ కాలేజ్ (గర్ల్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆదోని షాహి ఈద్‌గాహ్ పునర్నిర్మాణం, ముస్లింల స్మశానవాటికకు కాంపౌండ్ వాల ఇతర సదుపాయాల కోసం నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో బసాపురం వంకపై బ్రిడ్జి నిర్మాణం, పెద్దహరివనం - నాడంగ రోడ్ ఆదోని-సిరుగుప్ప (వయా సంతేకొల్లూరు, పెద్దహరివనం) రోడ్ మరమ్మతులు, కపటి-నాగలాపురం రోడ్కు నిధులు కేటాయించాలని వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు డా. నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి, ఆదోని నియోజకవర్గ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు అల్తాఫ్, ఆరిఫ్, జాఫర్, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రంగన్న, వెంకటప్ప, క్రిష్టప్ప పాల్గొన్నారు.


మంత్రి నిమ్మలకు వినతిపత్రం అందిస్తున్న టిడిపి నేతలు

# పోషకాహారం తీసుకోండి రక్తహీనతను నివారించండి

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ కుమార్..

**బద్వేల్, నవంబర్ 10:**
బద్వేల్ మండలం తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సోమవారం డాక్టర్ జి. రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ కాన్పు సమయంలో ఏదైనా చిన్నచిన్న రుగ్మతలు ఉన్నా 108 వాహనాన్ని ఉపయోగించుకొని ఆస్పత్రులకు రావాలన్నారు. పోషకాహారం, ఆసుపత్రుల్లో కాన్పుల విషయాలను గురించి జననీ సురక్ష ప్రోగ్రాం జననీ శిశు సురక్ష ప్రోగ్రామ్ ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. అంగన్వాడి సెంటర్లో ఇచ్చిన పోషకాహారం, ఐరన్ మాత్రలు ఉపయోగించుకొని రక్తహీనత లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి నెల 9వ తారీఖున తొట్టిగారి పల్లెలో స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శివ లలిత ఆధ్వర్యంలో గర్భిణీలను పరీక్షించి ఉచిత రక్త పరీక్షలు ఉచిత వైద్యం అందిస్తారన్నారు.
డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్య నేరమన్నారు. ఆడపిల్లలను పుట్టిద్దాం ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లను రక్షిద్దాం అనే నినాదంతో గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన కల్పించారు. బద్వేల్ సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ స్త్రీ నిపుణులు ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.రాజేష్ కుమార్ స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శివ లలిత , డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది విలేజి హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఏ. ఎన్. యం లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. రాజేష్ కుమార్

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

## యూరియా పంపిణీ .. సొసైటీ డైరెక్టర్ వెలుగోటి కొండయ్య.. వేముల బాలకృష్ణ ..

**ఉదయగిరి(కొండాపురం), నవంబర్ 10:**
కొండాపురం మండలంలోని తూర్పు ఎర్రబల్లి రైతు భరోసా కేంద్రంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, సొసైటీ డైరెక్టర్ వెలుగోటి కొండయ్య, వేముల బాలకృష్ణ రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ శాసన సభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు తూర్పుఎర్రబల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులు అవసరమైన వారు తమ ఆధార్ కార్డు తీసుకొని వచ్చి యూరియా పొందవలసిందిగా కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా కృషి చేస్తుందని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ద్వారా రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ముఖ్యంగా సూక్ష్మ సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) ప్రజలకు అందించలేదని అలాగే వ్యవసాయ పనిముట్లు రైతులకు అందించలేదని కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు అందించవలసినటువంటి విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పనిముట్లు డ్రిప్ ఇరిగేషన్, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపరిహారం , అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం వంటి సంక్షేమ కార్యక్రమాలు రైతులకు అందిస్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని అన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సహకారంతో ఉదయగిరి నియోజకవర్గం లోని రైతులకు అవసరమైనటువంటి అన్ని చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గ శాసనసభ్యులు అహర్నిశలు అధికారులతోనూ రాష్ట్ర ప్రభుత్వంతోనూ అనుసంధానంతో నియోజకవర్గంలో ప్రతి రైతుకు సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేస్తున్నారు. అటువంటి శాసనసభ్యులు మనకు దొరకటం ఎంతో అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నుబోయిన నరసింహారావు లింగాలదిన్నె నాగిరెడ్డి, బూత్ ఇంచార్జి చేబ్రోలు వినయ్ కుమార్, మోదేపల్లి శ్రీకాంత్ , గ్రామ ఆర్గనైజింగ్ సెక్రటరీ మండవ హరీష్ ,దామెర నాయుడమ్మ వ్యవసాయ అగ్రికల్చర్ అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


రైతులకు యూరియా అందిస్తున్న నేతలు

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ

**ఎల్ఎన్ పేట ,నవంబర్ 10:**
లక్ష్మీ నర్సు పేట మండలంలోని గొట్టిపల్లి గ్రామంలో సన్నిధానం అయ్యప్ప స్వామి పడిపూజ సోమవారం వైభవంగా నిర్వహించారు.గురుస్వామి సాంబశివరావు అభిషేకం, గణపతి పూజ, పుష్పార్చన,మంత్ర పూజ చేశారు.గ్రామం లో అయ్యప్ప స్వాములు నగర సంకీర్తన చేపట్టారు.శాస్త్రోక్తంగా, సాంప్రదాయ పద్ధతిలో అయ్యప్ప స్వామి 18 మెట్లు ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో స్వాములు పూజలు చేశారు.అయ్యప్ప స్వాముల శరణం ఘోష తో మార్మోగిపోయింది.సామూహికం గా అయ్యప్ప స్వాములు భక్తి భావాలు తో కూడిన గీతాలాపన తో భజన కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు స్వాములు పూజా కార్యక్రమాలు తిలకించారు.గ్రామం లో ఆధ్యాత్మికత భావాలు నెలకొన్నాయి.


పూజలు చేస్తున్న అయ్యప్ప స్వాములు


పూజలు చేస్తున్న గురుస్వామి సాంబశివరావు

# కొత్తపల్లె పంచాయతీ ఆకస్మిక తనిఖీలు

*సీఈవో ఓబులమ్మ ..*

**ముద్దనూరు, నవంబర్ 10 :**
మండల పరిధిలోని కొత్తపల్లె పంచాయతీలో సీఈవో ఓబులమ్మ సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని వీధులను పరిశీలిస్తూ కొన్ని డ్రైనేజీ కాలువలలో నీరు కదలి ముందుకు వెళ్లకపోవడంతో అక్కడే ఉన్న జెసిబి, అలాగే క్లబ్ మిత్ర ల ద్వారా కాలువలను శుభ్రం చేయించారు. గ్రామాల్లో డ్రైనేజీ,ద్వారా మీరు ఎక్కడ నిలవకుండా చేయాలని అన్నారు. అలాగే తాగు నీరు, తదితర ప్రభుత్వ అందించే సదుపాయాలు సక్రమంగా ప్రజలకు చేరువయ్యేటట్లు చూసుకోవాలని అధికారుల ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరిస్తున్నారా అని క్లాత్ మిత్రులను, చెత్త సేకరిస్తున్నారా అని గ్రామ వాసులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జమ్మలమడుగు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ రామాంజనేయులు ఎంపీడీవో రాధాకృష్ణ వేణి, డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు పంచాయితీ కార్యదర్శి సౌభాగ్య లక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


మురికి కాలువను పరిశీలిస్తునన సీఈవో ఓబులమ్మ

# నూతన వధూవరులకు ఆశీర్వాదం

**బద్వేల్, నవంబర్ 10:**
బద్వేల్ మున్సిపాలిటీ 17వ వార్డు శివరామకృష్ణ రావునగర్ ఐదోవీధిలో ఏరియా కన్వీనర్ కౌన్సిలర్ దుద్దుకూరి సత్యనారాయణ తుంగా వెంకటరమణ, రామ సుబ్బమ ఏకైక కుమార్తె నాగజ్యోతిమల్లు పెళ్లి కార్యక్రమంలో టిడిపి నేతలు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా. సుధమ్మ, ఉమ్మడి కడప జిల్లా డిసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మాజీ కూడా చైర్మన్ గురు మోహన్ ,మున్సిపాలిటీ వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, మున్సిపాలిటీ ఈచైర్మన్ రాజగోపాల్ రెడ్డి , వైస్ చైర్మన్ గోపాలస్వామి, జిల్లా కార్యదర్శి నాగేశ్వర రావు, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ రెడ్డెయ్య, అట్లూరు మండలం తెలుగుదేశం పార్టీ మాజీ పార్టీ అధ్యక్షుడు బోవిల్ల.అమర్నాథ్ రెడ్డి, చౌటపల్లి రాజగోపాల్ రెడ్డి , కీర్తిశేషులుఇరువురి రామయ్య కుమారుడు కుమార్, అట్లూరు మండల ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి , కోటపాటి ఓబులయ్య, సీనియర్ జర్నలిస్ట్ కుడమల చిన్నపరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


నూతన వధూవరులకు ఆశీర్వదిస్తున్న టిడిపి నేతలు

# పోషక ఆహారం తీసుకోండి సంపూర్ణ ఆరోగ్యవంతులు కండి

**బద్వేల్, నవంబర్ 10:**
పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుని సంపూర్ణ ఆరోగ్య వంతులు కావాలని డాక్టర్ సౌమ్య అన్నారు. సోమవారం శీలం వారి పల్లి , వల్లెల వారి పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ , అంగన్వాడి సెంటర్‌ను ఆమె పరిశీలించారు. అక్కడ భోజనశాల, బాత్రూమ్స్ లిటిల్ రూమ్స్ తాగునీరును పరిశీలించారు. అలాగే అంగన్వాడీ సెంటర్స్ మెనూ పరిశీలించి గర్భవతులకు ఇచ్చే ఆహారం గురించి అంగన్వాడి టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు . భోజనశాలను పరిశీలించి వంటవారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పిల్లలకి వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి తెలిపారు. హ్యాండ్ వాష్ గురించి వివరించారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని అన్నారు. ఏఎన్ఎంస్ ఫీల్డ్ లో ఏఎన్ఎమ్స్ ఆన్లైన్ సర్వేలను పరిశీలించి ప్రత్యేకంగా ఎన్సీడీ సర్వే పైన తొందరగా టార్గెట్ పూర్తి చేయాలని ఆదేశించారు. .హెల్త్ అసిస్టెంట్ ఎస్ శ్రీరామయ్య మాట్లాడుతూ లార్వా ఫీవర్ సర్వే ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నామన్నారు. దోమల వల్ల వచ్చే వ్యాధులు మలేరియా డెంగు చికెను గునియా ఫైలేరియా బోదకాలు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు పరిశీలించి క్లోరినేషన్ జరిగేటట్టు చూడడం తడి ప్రదేశాలలో అబిడ్స్ చల్లడం మురికి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు సమృద్ధిగా ఉన్నాయని ప్రైవేట్ హాస్పిటల్‌కి వెళ్లి వేల రూపాయల ఖర్చు చేసుకోవద్దు అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హైస్కూల్ టీచర్స్ ఏఎన్ఎమ్స్ ఆశాలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సిబ్బందికి సూచనలిస్తున్న డాక్టర్ సౌమ్య

# రాయలసీమ డిక్లరేషన్ మరచిన బిజెపి నేతలు

## మాజీ ఎమ్మెలే ఎం. ఏ గఫూర్ ..

**ఆదోని నవంబర్ 10:**
గతంలో కరువు ప్రాంతమైన రాయలసీమ ప్రాంతం అభివృద్ధి కోసం చేసిన డిక్లరేషన్ను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు, నాయకులు మరిచిపోయారని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం నాయకులు ఎం. ఏ గఫూర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కరువు ప్రాంతమైన, వెనుకబడిన రాయలసీమ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీ తీసుకొని వచ్చి అభివృద్ధి చేయవలసిన బిజెపి నాయకులు పూర్తిగా విస్మరించి రాయలసీమ ప్రజలకు తీరని ద్రోహం చేశారని ఆయన అన్నారు. సోమవారం ఆస్పరి, ఆలూరు ప్రాంతాల నుంచి వచ్చిన జాతాలు ఊరేగింపుగా ఆదోని ప్రధాన రహదారుల నుండి బయలుదేరి ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ధర్నాలో గఫూర్ మాట్లాడుతూ బీజేపీ చర్యలను తీవ్రంగా విమర్శించారు. రాయలసీమలోని ధర్మవరం నుండి బిజెపి అభ్యర్థి సత్యేంద్ర కుమార్ యాదవ్, ఆదోని నుంచి పార్థసారథి శాసనసభ్యులుగా ఎన్నుకున్నారని కాబట్టి రాయలసీమ ప్రజల అభివృద్ధి కోసం వారు పాటుపడాల్సింది పోయి ప్రజలను వారి బాధలకు వదిలివేసారని విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి రాయలసీమ ప్రాంతంలో ఉన్న ప్రజల ఇబ్బందులను వారి దృష్టికి తెచ్చి రాయలసీమకు ప్రత్యేకమైన ప్యాకేజీ 5వేల కోట్ల రూపాయలను తీసుకుని వస్తే వేదావతి, గుండ్రేవుల, నగర డోనా మొదలగు నీటి పథకాలు పూర్తయ్యే వేలాది ఎకరాలకు తాగు సాగునీరు వచ్చి వ్యవసాయం అభివృద్ధి చెంది వ్యవసాయ కూలీలు రైతులు వలస పోకుండా నివారించే పరిస్థితి ఉండేదని అన్నారు. కాబట్టి బిజెపి కూటమి ప్రభుత్వం వెంటనే రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రం రెండుగా విభజన జరిగినప్పుడు రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కూడా ఇస్తామని ప్రకటించారని పేర్కొన్నారు. రాయలసీమకు నిధులు తీసుకుని రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. తుంగభద్ర నది నుంచి గత సంవత్సరం 350 టీఎంసీలు వరద నీరు వృధాగా శ్రీశైలం డ్యాం కు వెళ్లిపోయిందని కాబట్టి ఈ నీటిని వినియోగించుకోవడానికి రాయలసీమలో మరిన్ని ప్రాజెక్టులు నిర్మించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు కర్నూల్లో తుంగభద్రా నది లో నీరు వేసవికాలంలో కూడా ప్రవహించేవని స్పష్టం చేశారు. అయితే ఇప్పుడు తుంగభద్ర జలాశయం పైన కర్ణాటక తుంగ, భద్ర నదుల పైన పెద్ద ఎత్తున డ్యాములు నిర్మించటం మూలన దిగువకు నీరు రాని పరిస్థితి ఉందని చెప్పారు. ఆర్డీఎస్ ప్రాజెక్టు కింద బ్రిజేష్ కుమార్ నాలుగు టీఎంసీలు నీటిని రాయలసీమ ప్రాంతం వినియోగించుకోవచ్చునని నీటిని కేటాయించినప్పటికీ కుడి కాలువ నిర్మాణం నాలుగు టీఎంసీల నీటి వినియోగానికి కావలసిన నీటి పథకం నిర్మించకపోవడం చాలా శోచనీయమని కూటమి ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తీవ్రస్థాయిలో విమర్శించారు. 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కర్నూల్లో ప్రమాణం చేస్తున్న సందర్భంలో ఆ సభలో ఆయన మాట్లాడుతూ వేదావతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని చెప్పడం జరిగిందని కానీ ఇంతవరకు పూర్తి చేయకపోవడం చంద్రబాబు నిర్లక్ష్యానికి ఒక ఉదాహరణ అన్నారు. చంద్రబాబు నిర్లక్ష్యం వల్ల ఇప్పటికి కూడా వేదవతి గుండ్రేవుల నీటి పథకాలు నిర్మాణం జరగకపోవడం వల్ల ఆదోని, ఆలూరు. ఎమ్మిగనూరు, పత్తికొండ, మంత్రాలయం నియోజకవర్గం పోయాయని అన్నారు. అలాగే కర్ణాటక రాష్ట్ర ప్రజలు తుంగభద్రా నదిలో విచ్చలవిడిగా నీటి చౌర్యానికి పాటుపడటం వల్ల తుంగభద్ర నీరు మంత్రాలయము, ఎమ్మిగనూరు, కల్లూరు ప్రాంతాలకు కూడా సాగు నీరు రాక వేలాది ఎకరాలు బీడు భూములుగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు ఆదోని పారిశ్రామిక నగరంగా ఎంతో అభివృద్ధి చెందిందని ఇప్పుడు పరిశ్రమలన్నీ మూతపడి కార్మికులు ఆకలి చావులకు గురయ్యారని అన్నారు, వ్యవసాయానికి సరైన నీటి సౌకర్యాలు, ఈ పథకాలు నిర్మాణం జరగక పొట్ట చేత పట్టుకుని పశ్చిమ ప్రాంతం ప్రజలు వలస పోతున్నారని చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం వలసలను ఆపలేకపోతుందని ఇలాంటి అసమర్ధపు ప్రభుత్వం ఉండడం ప్రజలకు శాపమని అన్నారు. చంద్రబాబు నాయుడు నేలపైన నడవడం లేదని విమానాలలో విహరిస్తున్నారని ఎద్దేవ చేశారు. ఎప్పుడు చంద్రబాబు నాయుడు ప్రవేట్ జపం చేస్తున్నాడని బహుళ జాతి కంపెనీలకు ప్రజా సంపదను అప్పగించే పనిలో ఉండి ప్రజా సమస్యలను పట్టించుకోవటం లేదని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా ఉందని మొద్దు నిద్ర పోతుంద నీ గఫూర్ పేర్కొన్నారు. అనంతరం సబ్ డివిజన్ కార్యాలయంలో ఉన్న ఏవో వసుంధరకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్




ఆందోళన చేస్తున్న దృశ్యం . ఊరేగింపుగా వస్తున్న దృశ్యం . అధికారి వసుంధరకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

# శివ నామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**హిరమండలం, నవంబర్ 10:**
పవిత్ర కార్తీక మాసం మూడవ సోమవారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని దుర్బలాపురం, కొండరాగోలు, భగీరథపురం పాతహిరమండలం, హిరమండలం, సుభలయ,తుంగ తంపర శివాలయాల్లో భక్తులు స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ఓం నమః శివాయ,హరిహర మహాదేవ శివ శంభో శంకర నామస్మరణ తో భక్తులు పూజలు చేశారు.వేకువ జామున నుండి భక్తులు ఆలయాలు ఎదుట బారులు తీరారు.ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయాలు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు


కార్తీక మాసం మూడవ సోమవారం దుర్బలాపురం శివాలయంలో భక్తులు


మోస్ట్ వాంటెడ్ హంతకుల అరెస్టు చూపుతున్న సీఐ మహమ్మద్ రఫీ, ఎస్ఐ అన్సర్‌బాష

# మోస్ట్ వాంటెడ్ హంతకుల ముఠా అరెస్ట్

## గంజాయి తీసుకొచ్చే వెస్ట్‌బెంగాల్ వ్యక్తి హత్య..
## మదనపల్లె వన్ టౌన్ సీఐ మహమ్మద్ రఫీ..

**మదనపల్లె, నవంబర్ 10 :**

వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఓ వ్యక్తిని హత్యచేసిన మదనపల్లె పరిసర ప్రాంతాల సుల్తాన్ ముఠా ఏకంగా రైల్వేట్రాక్‌పై పడేసింది. అదే ముఠా ఏపీలో హత్యలు, దోపిడీలు, ఎర్రచందనం, గంజాయి స్మగ్లింగ్ వంటి 18కేసుల్లో మోస్ట్ వాంటెడ్ పోలీసులు గుర్తించారు. సుల్తాన్ ముఠాను సోమవారం మదనపల్లె ఒకటవ పట్టణ పోలీసులు పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిందితుల అరెస్టుకు సంబంధించి వివరాలను తెలియజేశారు. మదనపల్లె పట్టణం త్యాగరాజువీధికి చెందిన హుస్సేన్ కుమారుడు సుల్తాన్(31), ఈశ్వరమ్మ కాలనీ ఓ ఫంక్షన్‌హాల్ సమీపంలో నివాసం ఉంటున్న మొహమ్మద్ ఫక్రుద్దీన్ కుమారుడు రబ్బానీ(21), అప్పారావు తోట సైదాపేటకు చెందిన కరీముల్లా కుమారుడు షేక్ సాధిక్(22), బసినికొండ గ్రామానికి చెందిన జాఫర్‌ఖాన్ కుమారుడు పటాన్ ఆసిఫ్‌ఖాన్(40), దేవళం వీధికి చెందిన మౌలా(33)స్నేహితులుగా కలిసి గంజాయి వ్యాపారం చేస్తున్నారు. వీరికి వెస్ట్ బెంగాల్‌కు చెందిన ఖదీర్ అనే వ్యక్తి గంజాయి తీసుకుని వచ్చి వీరికి ఇస్తూ.. అలా పరిచయం అవుతాడు. అదనంగా గంజాయి కావాలని రూ.50వేలు నగదును వెస్ట్ బెంగాల్ వ్యక్తి ఖదీర్‌కి అడ్వాన్స్‌గా ఇస్తారు. అయితే నెలరోజులు కాలం గడుస్తున్నా.. గంజాయి సరఫరా ఇవ్వకపోవడంతో అందరూ కలసి ఈ ఏడాది ఆగస్టు 15న ఖదీర్ దగ్గరకు వెళ్తారు. అంగళ్ళులో ఉన్న ఖదీర్‌ను వెంటబెట్టుకొని కర్నాటక రాష్ట్రం రాయల్పాడుకు ఓకారులో తీసుకెళ్తారు. మదనపల్లె బెంగళూరు రహదారి ఓ చెట్ల పొదలలోకి తీసుకెళ్ళి చితకబాదారు. అక్కడి నుంచీ మదనపల్లె పట్టణం పటాన్ ఆసిఫ్‌ఖాన్ ఇంటిలో ఉంచుతారు. ఆ రాత్రి వెస్ట్ బెంగాల్ వ్యక్తి ఖదీర్ చనిపోతాడు. సుల్తాన్ సూచనల మేరకు ఖదీర్ మృతదేహాన్ని మరుసటి రోజు రాత్రి సీటీఎం సమీపంలోని రైల్వే పట్టాలపై పడేస్తారు. కదిరి రైల్వేపోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేశారు. మదనపల్లె వన్‌టౌన్ సీఐ మహమ్మద్ రఫీ, ఎస్ఐ అన్సర్‌బాష, రహీముల్లా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ వెల్లడించారు.

# మీ సాయం మరువలేనిది

## ఎమ్మెల్యే అమర్‌కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని

**గంగవరం, నవంబర్ 10**

నిరుపేద కుటుంబానికి చెందిన తన ఉన్నత విద్యకు దోహదం చేసి మీరు చేసిన సాయం మరువలేనిదని ఓ విద్యార్థిని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికు ఆనందభాష్పాలతో కూడిన కృతజ్ఞతలు తెలియజేసింది. పెద్దపంజాణి మండలం, రాయలపేట పంచాయతీ గుడ్లంవారిలోపల్లికి చెందిన కె. నారాయణ కుమార్తె, డాక్టర్ కె. యమున, ఎం.ఫార్మ్., పి.హెచ్.డి. ఈ మధ్యనే పూర్తి చేసింది. ఆమె కర్ణాటకలోని మైసూరులో ఉన్న జెఎస్ఎస్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ నుండి ఫార్మాస్యూటికల్ సైన్సెస్‌లో డాక్టరేట్ పూర్తి చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈమె తన చదువు మధ్యలో ఆగిపోతుందేమోనన్న ఆందోళనతో ఉన్న సమయంలో పలమనేర్ ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆమెలో ఉన్న ప్రతిభను గుర్తించి సాయమందించారు. దాంతోపాటు ఆమె విద్యనభ్యసించిన కళాశాలలకు ప్రత్యేకంగా సమాచారం ఇచ్చి ఉన్నత చదువులకు దోహదపడ్డారు. దాంతో పాటు ఆమె ఉన్నత చదువులకు ఆయన ఇచ్చిన ప్రేరణాత్మక మాటలు మరియు బి.ఫార్మసీ పూర్తయ్యాక చేసిన సాయం హైదరాబాదులో ఇండస్ట్రియల్ ఉద్యోగం పొందడానికి దోహదపడి, భవిష్యత్తులో మరింత విజయాలను సాధించేలా ప్రోత్సహించాయి. దీంతో తన కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఎమ్మెల్యేను వారి స్వగ్రామంలో ఆమె కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.


విద్యార్థినికి సాయం చేస్తున్న ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

# పశువులు శుభ్రం చేసేందుకు వెళ్లి నీటి కుంటలో మునిగి ఇద్దరి మృతి

**రామకుప్పం, నవంబర్ 10:**

మండల పరిధిలోని కెంచనబళ్ళ బల్ల పంచాయితీ కోట చేను గ్రామానికి చెందిన యువకులు గ్రామ సమీపంలో ఉన్న నీటి కుంటలో పశువులు శుభ్రం చేసేందుకు వెళ్లి గల్లంతైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. సోమవారం స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కోట చేను చెందిన సుబ్బన్న కుమారుడు గోవిందరాజు ( 31) వీర్నమల పంచాయతీ కుల్లగానూరు గ్రామానికి చెందిన రామ్మూర్తి కుమారుడు సతీష్ (16) కోటచేను లోని తన అవ్వను చూసేందుకు వచ్చి ఉదయం ఉదయం 11 గంటలకు గ్రామ సమీపంలో ఉన్న నీటి కుంటలో పశువులను శుభ్రం చేసేందుకు వెళ్లారు. ప్రమాదవశాత్తు కుంటలో


మృతి చెందిన గోవిందరాజులు, సతీష్ (ఫైల్ ఫోటో)


రోధిస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

ఇరుక్కుపోయి మృతి చెందారు. టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ, రాష్ట్ర నేత నారాయణ చారి, నేతలుతో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. డిఎస్పి పార్థసారథి, సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ వెంకట మోహన్ సిబ్బందితో కలిసి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిమిత్తం మృతులను కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. కాగా గోవిందరాజులు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. దీంతో గ్రామంలో యువకుల మృతితో విషాదఛాయలు అలముకున్నాయి.

# పంచాయతీ కార్యదర్శి బెదిరింపుల పర్వం!

## పంచాయతీ కమిషనర్‌కి సన్నిహిత మిత్రురాలినంటూ బెదిరింపులు.. పన్నుల సొమ్ము ఎవరి ఖాతాలోకి.. ఇంటిపన్ను వసూళ్లు వేలల్లో.. ఖజానాకు జమ వందల్లో .. కోళ్లబైలు పంచాయతీ కార్యదర్శి మంజుల తీరుపై గ్రామస్థుల గురు.. సబ్‌కలెక్టరేట్ ఎదుట నిరసనలు..

**మదనపల్లె, నవంబర్ 10 :**

రాష్ట్ర పంచాయతీ కమిషనర్ కృష్ణతేజకి తాను సన్నిహిత మిత్రురాలిని, పంచాయతీలో నేనేమి చేసినా మీరంతా నన్నేమి చేయలేరు అంటున్న కోళ్ళబైలు పంచాయతీ మహిళా కార్యదర్శి మంజుల మాట తీరుపై గ్రామస్థుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసలు పంచాయతీలో పట్టణానికి అతి సమీపంలో ఉంది. అయితే ఇంటిపన్నుల చెల్లింపులు ఆన్‌లైన్‌లో కాకుండా.. ఆ కార్యదర్శి నిర్ణయించే సొమ్ములు ఖచ్చితంగా చెల్లించాలంటూ.. ఇళ్ళవద్దకే వచ్చి వసూళ్ళు చేసుకుని.. తక్కువ సొమ్ములకు రశీదులు ఇస్తోందని బాధితులు ఆరోపించారు. అసలు ఆ పంచాయతీ పన్నుల సొమ్ము ఎవరి ఖాతాలోకి.? వెళుతున్నాయో.. ఉన్నతాధికారులు సైతం స్పందించలేదన్నారు. ఇంటి, కుళాయి పన్నులు వేలల్లో వసూళ్ళు చేసుకుని.. ఖజానాకు వందల్లో జమ చేస్తున్నట్లు అనుమానాలను వ్యక్తం చేస్తూ.. కోళ్లబైలు పంచాయతీ కార్యదర్శి మంజుల తీరుపై గ్రామస్థులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతూ.. ?నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని మదనపల్లె సబ్‌కలెక్టరేట్ ఎదుట నిసరనలు చేపట్టి ఏఓకు ఫిర్యాదులు చేసారు. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం కోళ్లబైలు పంచాయతీకి ఇంచార్జ్ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న మంజుల పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతోందని, ప్రజల సమస్యలను పట్టించు కోవడం లేదని కోళ్ళబైలు గ్రామస్థులు మదనపల్లె సబ్‌కలెక్టరేట్ ఎదుట నిరసనలు చేపట్టారు. వీరికి మద్దతుగా బహుజన యువసేన అధ్యక్షులు పునీత్ మద్దతు పలికారు. ఆరోపించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఏవో నిర్మలదేవికి కోళ్లబైలు కార్యదర్శి మంజుల అవినీతి అక్రమాలపై పంచాయితీ గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. పంచాయతీ కార్యదర్శి చేసిన అవినీతి, అక్రమాలు, పంచాయతీ ప్రజల పట్ల ఆమె వ్యవహరిస్తున్న తీరు, సమస్యలను పరిష్కరించకుండా ప్రజలను ఇబ్బంది కలిగిస్తోందని ఆధారాలతో సహా ఏవోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజలను బెదిరింపులకు గురి చేస్తోందన్నారు. ఆమెపై


కోళ్లబైలు పంచాయతీ కార్యదర్శి మంజులపై ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు


మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఎదుట నిసరన చేపట్టిన కోళ్ళబైలు గ్రామస్థులు

తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్థులు, మహిళలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ కార్యదర్శి మంజుల తనను తాను 'సుప్రీమ్'గా భావించుకోవడం జరుగుతుందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విధులు నిర్వహిస్తున్నారని, ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారని ఆరోపించారు. అధికారుల బెదిరింపులు, రాష్ట్ర పంచాయతీ కమిషనర్ కృష్ణతేజకి తాను అత్యంత సన్నిహిత మిత్రురాలినని చెబుతూ, అధికారులను కూడా భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పన్ను వసూళ్లలో అక్రమాలు, కంప్యూటర్ బిల్లులు జారీ చేయకుండా పన్నులు వసూలు చేస్తున్నారని, వసూలు చేసిన మొత్తాన్ని సీఎంఎఫ్ఎస్ ఖాతాలో జమ చేయడం లేదని తీవ్ర ఆరోపణ చేశారు. ఖాతాల నిర్వహణలో లోపాలు, వసూలు చేసిన మొత్తాన్ని పంచాయతీ బ్యాంకు ఖాతాలో జమ చేయకుండా, తన వ్యక్తిగత ఖాతా ఫోన్‌పే ద్వారా డబ్బులు స్వీకరిస్తున్నారని, అంతేకాక ఒకటి చట్టబద్ధమైనది, మరొకటి అక్రమమైనదిగా రెండు రకాల పుస్తకాలను నిర్వహిస్తోందని తెలిపారు. కార్మికుల వేతనాల చెల్లింపు, పంచాయతీ కార్మికులకు వేతనాలను బ్యాంకు ఖాతాల ద్వారా కాకుండా, నిబంధనలకు విరుద్ధంగా చేతితో నగదు రూపంలో చెల్లిస్తున్నారని పేర్కొన్నారు.?పారిశుద్ధ్య సమస్యలపై పదేపదే ఫిర్యాదు చేసినప్పటికీ, గ్రామంలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడంలో ఆమె విఫలమయ్యారని మండిపడ్డారు. ఈ అక్రమాలు నిబంధనల ఉల్లంఘనలపై ఉన్నతస్థాయిలో విచారణ జరిపి, కార్యదర్శి మంజులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ఆమెను విధుల నుంచీ తప్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినందుకు క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. ఈమె వ్యవహారి శైలిపై గతంలో జిల్లా కలెక్టర్, డీపీఓ, డివిజనల్ పంచాయతీ అధికారి, ఎంపీడీవోల సైతం ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. వాస్తవానికి కోటవారిపల్లి పంచాయతీ రెగ్యులర్ కార్యదర్శిగా పనిచేస్తున్న ఈమెను ఎంతో ఆదాయ వనరులు ఉన్న కోళ్లబైలు, కురవంక గ్రామ పంచాయతీలకు ఇన్చార్జిగా నియమించడం ఏమిటని ప్రశ్నించారు. ఈమె ఎక్కడ పనిచేసిన అక్కడ వివాదాల నెలకొని, అవినీతి అక్రమాల చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. వెంటనే కురవంక, కోళ్లబైలు పంచాయతీ కార్యదర్శుల ఇన్‌చార్జి బాధ్యతలను తప్పించి, ఇదే పంచాయతీలకు నిజాయితీగల రెగ్యులర్ కార్యదర్శులను నియమించాలని డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలోనే ఉన్న డీఎల్పిఓ నాగరాజపై గ్రామస్థులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎందుకు కార్యదర్శి మంజులపై చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో నిర్మలదేవి కార్యదర్శిపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ యువసేన నాయకులు పునీత్‌కుమార్, కోళ్లబైలు పంచాయతీ గ్రామస్థులు, బాధితులు, ప్రజలు పాల్గొన్నారు.


ప్రమాద బీమా చెక్కు అందిస్తున్న కూటమి నేతలు

# టిడిపి సభ్యత్వంతో ప్రమాద బీమా అందజేత

**రామకుప్పం, నవంబర్ 10:**

మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ తగరాల తండా గ్రామానికి చెందిన స్వామి నాయక్ భార్య పర్వతమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. సోమవారం కూటమి నేతలు ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయల చెక్కును క్లిస్టర్ ఇన్చార్జి రవి రెడ్డి నేతలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు నాయుడు వంద రూపాయల టిడిపి పార్టీ సభ్యత్వ నమోదుతో పేద ప్రజలకు ఓ వరం లాంటిది అన్నారు. ప్రతి సభ్యత్వ నమోదు లబ్ధిదారునికి టిడిపి పార్టీ అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి రంగనాథం విజయ్ కుమార్ మని ఆనంద్ శెట్టి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నేతలు

# పది లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం

**రామకుప్పం, నవంబర్ 10:**

మేజర్ పంచాయతీలోని మిట్టపల్లి ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నూతన సిసి రోడ్డు నిర్మాణానికి కూటమి నేతలు భూమి పూజ చేశారు. సీసీ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి కార్యదర్శి నరసింహులు మాయ సర్పంచ్ సీతాపతి ఆసుపత్రి డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి అల్లి శీన కేశవరెడ్డి ఆంజనేయప్ప తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వైసీపీ ఇన్‌చార్జ్ నిసార్‌అహ్మద్, నాయకులు

# 12న పీపీపీకి వ్యతిరేకంగా వైసీపీ ర్యాలీ

## పోస్టర్ ఆవిష్కరణ.. సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ..

**మదనపల్లె, నవంబర్ 10 :**

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కళాశాలు పీపీపీ విధానానికి వ్యతిరేకంగా చేపట్టిన కోటి సంతకాల ఉద్యమం ఉధృతం చేస్తాం. ఈనెల 12న మదనపల్లె పట్టణంలో చేపట్టే భారీర్యాలీని విజయవంతం చేయాలని సోమవారం మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానిక బెంగళూరు బస్టాండు నుంచీ మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగే ర్యాలీ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వైసిపి కార్యాలయంలో జరిగిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ తోపాటు వైసిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు షమీమ్ అస్లాం, నియోజకవర్గం పరిశీలకులు అనూష రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి, జడ్పీటీసీ ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లె జిల్లా పేరునే కొనసాగించాలి

## కులసంఘాలు ప్రముఖుల పేర్లు పెట్టాలనడం సహేతుకం కాదు .. ు టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ ..

**మదనపల్లె, నవంబర్ 10 :**

: నూతనంగా ఏర్పాటు కాబోతున్న మదనపల్లి జిల్లా కేంద్రానికి మదనపల్లి పేరునే కొనసాగించాలని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె పట్టణం నిమ్మనపల్లి కూడలిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి మదనపల్లెకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అప్పట్లోనే మదనపల్లిలో సబ్ కలెక్టర్ కార్యాలయం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయం ఉండేవన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆరోగ్యవర్గం మెడికల్ సెంటర్, అనిబిసెంట్ ఏర్పాటు చేసిన వంద సంవత్సరాల చరిత్ర కలిగిన బీటీ కళాశాల ఈ ప్రాంతానికి తలమానికంగా ఉన్నాయన్నారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో మదనపల్లెకు అన్యాయం చేసిందన్నారు. అప్పట్లో మదనపల్లె జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ, వామపక్షాలు, ప్రజా సంఘాలు మదనపల్లి జిల్లా కోసం ఉద్యమించాయని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు జిల్లాల పునర్విభజనపై మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసిందన్నారు. మంత్రివర్గ ఉపసంఘం మదనపల్లి జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలపడంతో ఇక్కడి ప్రజల దశాబ్దాల కల నెరవేరినట్లు అయిందన్నారు. అయితే మదనపల్లి జిల్లా ఏర్పాటుకు సానుకూల సంకేతాలు రావడంతో పలు కులసంఘాలు వారి కులానికి


మాట్లాడుతున్న టీడీపీ అధికారప్రతినిధి ఆర్.జే.వెంకటేష్

చెందిన ప్రసిద్ధిగాంచిన వారి పేర్లు పెట్టాలని తీసుకు రావడం సహేతుకం కాదన్నారు. ముఖ్యంగా విద్యా సంఘాలు, విద్యావేత్తలు రవీంద్రనాథ్ ఠాగూర్, అనిబిసెంట్, జిడ్డు కృష్ణమూర్తి పేరు పెట్టాలని, బలిజ సంఘం నాయకులు శ్రీకృష్ణదేవరాయలు, వాల్మీకిబోయలు వాల్మీకి జిల్లాగా ప్రకటించాలని, ముస్లిం మైనార్టీ నాయకులు టిప్పు సుల్తాన్, రెడ్డి సంఘాల నాయకులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, కురబ సంఘం నాయకులు కనకదాస, వడ్డెర సంఘం నాయకులు వడ్డెర ఓబన్న, రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ, పాలఏకరి సంఘం నాయకులు మర్యాద రామన్న, బీసీ సంఘాలు జ్యోతిరావు పూలే, వైశ్య సంఘాలు వారు టంగుటూరి గోపాలకృష్ణ, కమ్యూనిస్టులు సీతారామయ్య పేర్లు పెట్టాలని ఇలా ఎవరికి వారు తమకు తోచిన పేర్లను మదనపల్లి జిల్లాకు నామకరణ చేయాలనడం సహేతుకం కాదన్నారు. ఒక కులానికి చెందిన ప్రముఖ వ్యక్తి పేరు మదనపల్లి జిల్లాకు పెడితే సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, కావున అందరికీ ఆమోదయోగ్యమైన మదనపల్లి జిల్లా పేరునే కొనసాగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పిపిపికి వ్యతిరేకంగా ఐక్యపోరాటం చేద్దాం రండి

## భూ కబ్జాలపై ప్రశ్నిస్తే గగ్గోలు పెడుతున్న టీడీపీ నేతలు వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ..

**మదనపల్లె, నవంబర్ 10 :**

పీపీపీ విధానాన్ని ఉపసంహరించుకుని మెడికల్ కాలేజీలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు అతీతంగా పోరాటం చేయడానికి కూటమి నాయకత్వం వహిస్తే మీ వెంట నడుస్తామని.. అందుకు మీరు సిద్ధమా అని వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రశ్నించారు. మదనపల్లె మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర వైసిపి కౌన్సిల్ సభ్యురాలు గుండ్లూరి షమీమ్ అస్లాం ఆధ్వర్యంలో కోటి సంతకాల రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు అనూష రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మనుజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు, కార్యకర్తలు హజరై కోటి సంతకాల ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ మదనపల్లె మెడికల్ కాలేజ్ పీపీపీ విధానాన్ని వ్యతిరేకించే సత్తా.. కూటమి నాయకులకు వుందా.? అని నిస్సార్ అహమ్మద్ ప్రశ్నించారు. కోళ్ళబైలు భూ కబ్జాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ప్రశ్నిస్తే కరెంట్ షాకు కొట్టినట్లుగా.. గిలగిలాడే మీరు మెడికల్ కాలేజ్ ప్రయివేటీకరణపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. మదనపల్లె మెడికల్ కాలేజ్ ప్రభుత్వం నిర్వహిస్తే పేదలకు వైద్యం అందడం తోపాటు, పేద విద్యార్థులకు ఉచితంగా మెడికల్ సీట్లు వచ్చి డాక్టర్లు కావడం జరుగుతుందని తెలిపారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం చేస్తే భవిష్యత్తు తరాల విద్యార్థులు వైద్య విద్య అభ్యసించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని, కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పీపీపీ విధానానికి వ్యతిరేకంగా కోటి సంతకాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పిలుపునిచ్చారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను తీసుకువచ్చారని వివరించారు. వాటిని ప్రైవేటుపరం చేసేందుకు సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందన్నారు. దీంతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందన్నారని వివరించారు. పీపీపీ విధానంలో లేకుండా ప్రభుత్వమే మెడికల్ కళాశాలలు చేపట్టే విధంగా నేడు మన అందరూ రక్షించుకుంటేనే భవిష్యత్తులో పేదల పిల్లలు డాక్టర్ల అవుతారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రతి ఒక్కరూ పీపీపీ విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని, మీ పిల్లలు డాక్టర్లు కావాలంటే కోటి సంతకాల ఉద్యమంలో భాగస్వామ్యులు కావాలని కోరారు. ముడుపుల కోసమే మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. పేదలకు ఉచితంగా వైద్యం అందించే మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ వైద్యశాలల కోసం చేస్తున్న పోరాటంలో ప్రతిఒక్కరూ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అనూష రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు షమీమ్ అస్లాం, మున్సిపల్ చైర్మన్ మనుజారెడ్డి, వైస్‌చైర్మన్ జింకా చలపతి, కౌన్సిలర్లు ఫర్జానరఫీ, ఇర్ఫాన్, చరణ్, రాజేష్, ఈశ్వర్ నాయక్, పాల్ చంద్ర శేఖర్, శ్రీనివాసులు, రహీం, భాను, యూనస్, శారదా రెడ్డి, మహేష్, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.



రచ్చబండ సమావేశం నిర్వహించిన వైసీపీ ఇన్‌చార్జ్ నిసార్ అహ్మద్

## జిల్లా సాయి చెకిముఖి పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు

**కనేకల్, నవంబర్ 10:**
కనేకల్ మండలంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన మండల స్థాయి చెకిముఖి ప్రతిభ పరీక్షల్లో కనేకల్ ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు ప్రతిభ కనబరిచారు. ఈ పరీక్షల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థినులు డి. అఖిల, ఎల్. ఈందుప్రియ, బి. కావ్య ఈశ్వరిలు విశిష్ట ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి చెకిముఖి పరీక్షలకు ఎంపిక అయ్యారు.వారి విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ రెహానా బేగమ్ మాట్లాడుతూ, “మా విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కావడం మా పాఠశాలకే గర్వకారణం. ఈ విజయం ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ఫలితం” అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది విద్యార్థులను అభినందిస్తూ, జిల్లా స్థాయి పోటీల్లోనూ అదే ఉత్సాహంతో పాల్గొని మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.


జిల్లాస్థాయి చెకుముకి పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థినిలు

## మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేసింది గత ప్రభుత్వమే

### క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు..

**అనంతపురం, కల్చరల్ నవంబర్ 10 :**
ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను నిర్వీర్యం చేసింది గత జగన్



ప్రభుత్వమేనని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు పేర్కొన్నారు. సోమవారం నగరంలోని టిడిపి అర్బన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిర్మించిన ఐదు మెడికల్ కాలేజీలో కేంద్ర ప్రభుత్వం నిధులతోనే నిర్మించారని, మెడికల్ కాలేజీలకు అవసరమైన నిధులను పక్కదారి పట్టించాలని, రూ.700 కోట్లు పీజీ మెడికల్ సీట్లో కొరకు ఖర్చు చేయకుండా.. దీనివల్ల స్పెషలిస్ట్ డాక్టర్లకు అన్యాయం చేశారన్నారు. ఎంబిబిఎస్ సీట్లను ప్రైవేటీకరించింది జగన్ ప్రభుత్వమేనన్నారు. ఎన్టీఆర్ పాలనలో 28 మెడికల్ కాలేజ్ స్థాపించారని , 1995-2004 మధ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ చొప్పున 19 మెడికల్ కాలేజీలు స్థాపించారని, 2014-2019 మధ్య నవ్యాంధ్రలో 8 మెడికల్ కాలేజీలు స్థాపించారన్నారు.


ర్యాలీ పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక ర్యాలీ పోస్టల్ విడుదల

**యాడికి, నవంబర్ 10 :**
యాడికి వైస్సార్సీపీ కార్యాలయంలో మాజీ ఎంమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ ఎం. సంజీవరాయుడు సమక్షంలో మెడికల్ కాలేజీల ప్రవేట్కరణను నిరసిస్తూ 12 తేదీ నిర్వహించే ర్యాలీ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాలరమేష్ బాబు. వెంకటరామిరెడ్డి బ్రహ్మానందరెడ్డి. శివకేశవరెడ్డి వెంకటరామిరెడ్డి జయరామిరెడ్డి. తలారినగేష్ ఆదినారాయణ రెడ్డి. లక్ష్మిరెడ్డి కత్తి మనీపల్లి చంద్రశేఖరెడ్డి. అశోక్ రెడ్డి. చాలామరెడ్డి భాస్కరెడ్డి. రంగ. మారుతీ. రామకృష్ణ. మల్లికార్జున. రోసిరెడ్డి రామాంజనేయులు రామసుబ్బారెడ్డి శివశంకర్ రెడ్డి కొండారెడ్డి కరుణాకర్ చౌడయ్య రామాంజులరెడ్డి మల్లేశశ్వరెడ్డి కంభగిరి. సుబ్బారెడ్డి రవిశంకరెడ్డి. కేశవరెడ్డి పాల్గొన్నారు.

## కైలాస నాథ అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి

**తాడిపత్రి, నవంబర్ 10:**
శ్రీరామచంద్రునిచే ప్రతిష్ట గావించి, దక్షిణ కాశీగా కొనియాడబడుతున్న శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీకమాసం 20వ రోజున మూడవ సోమవారం సందర్భంగా కైలాసంలో కైలాసనాథ అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అంతరాలయంలో మంచు కొండల నడుమ శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఉన్నట్లు చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. కార్తీక మాసం మూడవ సోమవారాన్ని పురస్కరించుకొని భారీగా భక్తులు తరలివచ్చారు. వేకువ జామున 3 గంటలకే శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షీరాభిషేకం, ప్రత్యేకంగా అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారికి క్షీరాభిషేకం భక్తులు చేసే విధంగా సౌకర్యం కల్పించారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు కేదారేశ్వర నోములు చేసి కోర్కెలు కోరారు. కార్తీకదీపాలు వెలిగించి పెన్నానదిలో వదిలారు.


కైలాస నాథుని అలంకరణలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి


శివ బాలయోగి ఆశ్రమంలో అభిషేకం చేస్తున్న భక్తులు. శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో పూజలు

# పంచాక్షరి మంత్రంతో మార్మోగిన శైవ క్షేత్రాలు

**అనంతపురం కల్చరల్ నవంబర్ 10**
కార్తీక మాసంలో మూడవ సోమవారం పురస్కరించుకొని నగరంలోని శైవ క్షేత్రాలలో శివనామస్మరణతో మార్మోగాయి. శివ బాల యోగి మహరాజ్ ఆశ్రమము శ్రీ అనంతేశ్వర స్వామి దేవస్థానము ఈ రోజున ఉదయం 7.00గం ల నుంచి భక్తుల స్వహస్తములతో అనంతేశ్వర స్వామి వారికి పంచామృత సహిత ఏకవార రుద్రాభిషేకము సుగంధ ద్రవ్యములతో గంగాభిషేకం, రజిత బిల్వపత్రము లతోను మరియు వివిధ రకాల పుష్పములతోను స్వామి వారికి అర్చన, అష్టోత్తరము నిర్వహించారు. శ్రీ


బాబా మందిరంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు


ఒకటవ రోడ్డు కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో పూజలు అందుకున్న స్వామివారు

అనంతేశ్వరి అమ్మవారికి మహిళలు వడిబియ్యం చీర సారె సమర్పించినారు. ప్రెసిడెంటు జూటూరు అరవింద్ వైస్ ప్రెసిడెంటు రత్నగిరి దేవరాజ్ సెక్రెటరి కలువల మల్లికార్జున, ట్రెజరర్ .ప్రసాద్, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. మూడవ రోజులని బావ మందిరంలో కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఒకటో రోడ్డు లోని శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో విశేష పూజలను నిర్వహించారు.

# వైద్యశాలలో గర్భవతులకు వైద్య పరీక్షలు

### సివిఆర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదానం..

**యాడికి, నవంబర్ 10 :**
ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యాధికారులు డాక్టర్ సాయి సుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భవతులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై వైద్యులు పలు సూచనలు, సలహాలు అందించారు. పోషకాహారం ఆవశ్యకత, బర్త్ ప్లాన్, ఆరోగ్య విద్య గురించి వివచించారు. గర్భవతులను ఉచిత స్కానింగ్ కోసం తాడిపత్రికి పంపించారు. అనంతరం మారుమూల గ్రామాల నుండి వచ్చిన గర్భవతులకు రాయలచెరువు సివిఆర్ డెవలప్మెంట్ సొసైటీ దాతలు డా. శివ ప్రసాద్ రెడ్డి, హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్, రాయలచెరువు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత సివి రమణా రెడ్డి సహకారంతో భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సాయి సుమంత్ రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు, సిహెచ్ ఓ జుబెద, సూపర్వైజర్ రామ్ ప్రసాద్ గౌడ్, శోభకుమారి, ఎం ఎల్. హెచ్.పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. గర్భవతులకు భోజన వసతి కల్పించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు.


సివిఆర్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదాన కార్యక్రమం చేపడుతున్న దృశ్యం


యాడికి వైద్యశాలలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు సాయి సుమంత్ రెడ్డి. సిబ్బంది.

# పాలసీదారుల భవిష్యత్తు భద్రతే ఎల్ఐసి లక్ష్యం

### మార్కెటింగ్ మేనేజర్ పి శ్యామసుందర్..

**డి హిరేహాల్/ రాయదుర్గం నవంబర్ 10**
జీవిత బీమా సంస్థలో(ఎల్ఐసి) పాలసీ తీసుకున్న పాలసీదారుల భవిష్యత్తు భద్రతను కల్పించడమే జీవితబీమా సంస్థ విధానాల ప్రధాన ఉద్దేశమని జీవిత బీమా సంస్థ కడప డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ పి శ్యామసుందర్ పేర్కొన్నారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని జీవిత బీమా కార్యాలయాన్ని ఆ సంస్థ కడప డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ శ్యామ్ సుందర్ పరిశీలించారు. కార్యాలయంలో పాలసీదారులకు అందుతున్న సేవలను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏజెంట్ల సమావేశంలో నూతన వ్యాపారం సేకరణ పై మార్కెటింగ్ మేనేజర్ పి శ్యామసుందర్ ఏజెంట్లకు కొన్ని పద్ధతులు సూచనలు ఇచ్చారు. మారుతున్న కాలానుగుణంగా ప్రజలకు అవసరమయ్యే జీవిత బీమా పాలసీలను అమ్మాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల్లో జీవిత బీమా సంస్థ పై అవగాహన పెంచేందుకు ప్రతి ఏజెంటు కృషి చేయాలని ఆయన కోరారు. జీవిత బీమా సంస్థ కేవలం పెట్టుబడి సాధనం కాదని కుటుంబ భద్రతకు బలమైన అస్త్రమని ఆయన పేర్కొన్నారు. జీవితంలో అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు జీవిత బీమా


ఏజెంట్ల సమావేశంలో మాట్లాడుతున్న జీవిత బీమా సంస్థ అధికారులు

సంస్థ పాలసీ మాత్రమే కుటుంబాన్ని ఆర్థిక ఇబ్బందుల నుంచి కాపాడగలదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఇంటిలో కనీసం ఒక ఎల్ఐసి పాలసీ ఉండే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పెద్ద ఎత్తున పాలసీలు సేకరించాలని ఆ సంస్థ మార్కెటింగ్ మేనేజర్ పి శ్యామసుందర్ కోరారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం సమయానికి సేవలు అందించడం తద్వారా జీవిత భీమా సంస్థ పై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందని ఆయన సూచించారు. జీవిత బీమా ఫలాలు ప్రతి ఇంటికి చేరాలంటే ఏజెంట్ మిత్రులు సామాజిక బాధ్యతతో సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జీవిత బీమా సంస్థ ఎప్పటికప్పుడు కొత్త పాలసీలు తీసుకొస్తుందని ఆ యొక్క పాలసీలను ప్రతి ఒక్కరికి కొత్త పాలసీ ఇవ్వాలని ఏజెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కడప డివిజన్ సేల్స్ మేనేజర్ ఎం రామకృష్ణ స్థానిక బ్రాంచ్ మేనేజర్ జె లక్ష్మణ్ నాయక్ కళ్యాణదుర్గం ఎస్ఓ మేనేజర్ సమీ ఉల్లా అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ ధర్మతేజ్ అభివృద్ధి అధికారులు శ్రీనివాసులు, రవికుమార్, ఎండి వెంకటేశులు శ్రీనివాసులు, నరేష్, సాయి లతోపాటు ఏజెంట్ మిత్రులు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన జీవిత బీమా సంస్థ ఏజెంట్లు

## జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని గీతారెడ్డికి కలెక్టర్ అభినందనలు

**కనేకల్లు, నవంబర్ 10:**
ఇటీవల ఢిల్లీలో జరిగిన మైత్రి సైన్స్ మేళాలో పెయింటింగ్ కాంపిటీషన్లో మొదటి స్థానంలో నిలిచిన మండల పరిధిలోని హనకనహాల్ జిల్లా ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని గీతారెడ్డి ని సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అభినందించారు. ఈనెల 6 నుండి 8వ తేదీ వరకు ఢిల్లీలో నిర్వహించిన అంతరిక్ష శాస్త్రం - ప్రపంచ అధ్యయన అవకాశం అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ పాఠశాల విద్యాశాఖ మరియు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష వారు రాష్ట్రానికి చెందిన ప్రతి జిల్లా నుండి ఎంపిక చేసిన ఇద్దరు విద్యార్థులు చొప్పున మొత్తం 52 మంది విద్యార్థులకు పాల్గొనే అవకాశం కల్పించింది. వీరిని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ మరియు రాష్ట్ర సర్వ శిక్ష ప్రతినిధులు మరియు ఎంపిక చేసుకున్న ఉపాధ్యాయ బృందం పర్యవేక్షణలో ఈనెల 5వ తేదీ ఢిల్లీ లో జరిగే కార్యక్రమాలకు అనంతపురం జిల్లా నుండి కనేకల్ మండలం హనకనహల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పుట్లూరు గీతారెడ్డి పోటీలలో పాల్గొని ప్రథమ స్థానంలో గెలిచింది. జిల్లా కలెక్టర్ ఆనంద్ విద్యార్థినితో ఢిల్లీ అంతరిక్ష కార్యశాల పర్యటన విషయాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో జిల్లాకు ఆంధ్రప్రదేశ్ కు పేరు తెచ్చే విధంగా మరెన్నో విజయాలు సాధించాలని విద్యార్థిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్వ శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజా, ఇన్చార్జ్ డిఈఓ మల్లారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి బాల మురళి కనేకల్ మండల విద్యాధికారి భవాని శంకర్ హెడ్మాస్టర్లు వేణుగోపాల్ జయప్రద, గీతారెడ్డి మార్గదర్శక ఉపాధ్యాయులు మేడాప్రసాద్, సర్వ శిక్ష కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి( సిఎంఓ) చంద్రశేఖర్, సైన్సు ఉపాధ్యాయులు చంద్రమునయ్య, గంగాభవాని పాల్గొన్నారు.


గీతారెడ్డిని అభినందిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు


జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి విజేతగా నిలిచిన గీతారెడ్డిని అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ

**గుత్తి, నవంబర్ 10:**
గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో వార్డు కౌన్సిలర్ పుష్పవతి , 9వ వార్డు ఇన్చార్జి జీపు రమణ ఆధ్వర్యంలో ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్లో భాగంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చెయ్యాలని చూస్తుందని అలాగే జరిగితే జరిగే నష్టాలను ప్రజలకు తెలియజేశారు.మెడికల్ కాలేజీల వ్యతిరేకంగా ప్రజలు స్వచ్ఛందంగా సంతకాలు చేశారు. ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రంగయ్య గారు గుత్తి మున్సిపల్ కౌన్సిలర్ వాల్మీకి శివ గారు వలంటీరి రమేష్ విరార్జున, హిమాలయ, నాగరాజు,వలంటీరి శివతదితరులు పాల్గొన్నారు.


కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు


గుత్తిలో కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకులు

## గొర్రెల సంత ఆదాయం పంచాయితీకి వచ్చేటట్టు చూడండి

### తహసీల్దార్ ప్రతాపరెడ్డికి వినతి పత్రం..

**యాడికి. నవంబర్ 10 :**
యాడికి మండల కేంద్రంలోని గొర్రెల సంత ఆదాయాన్ని లోకల్ నాయకులు వద్ద నుండి పంచాయతీకి ఆదాయం వచ్చేటట్లు చూడాలని సోమవారం సిపిఐ నాయకులు రైతు సంఘం నాయకులు తహసిల్దార్ ప్రతాపరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. అందులో వారు వివరిస్తూ యాడికి మేజర్ పంచాయతీకి సంబంధించిన గొర్రెల మార్కెట్ దాదాపుగా నాలుగు దశాబ్దాల నుండి యాడికి గ్రామ పంచాయితీకి ఆదాయ వనరులుగా ఉండేది ప్రతి సంవత్సరం గొర్రెల సంత మార్కెట్ పంచాయితీలో వేలంపాట వేసేవారు. పతి వారం ఈ గొర్రెల సంత మార్కెట్ కి కర్నూలు జిల్లా తో పాటు మన జిల్లా నుండి దాదాపు 40 గ్రామాల నుండి వ్యాపారస్తులు పాల్గొనేవారు గ్రామ పంచాయతీకి ఆదాయ మార్గం ఇచ్చేది అలాంటి వాటిని అధికారులు కాపాడుకోవాలని దీనివల్ల పంచాయితీ అభివృద్ధి చెందుతుందని కానీ ప్రభుత్వ ఆదాయాన్ని ప్రైవేట్ పరం చేయడం ఎంతవరకు సబబు ఈ గొర్రెల సంతలో వచ్చే ఆదాయం పై కన్నేసిన స్థానిక నాయకులు ఆ ఆదాయాన్ని తీసుకొని వారి జోబులు నింపుకుంటున్నారని ఈ అక్రమ సంపాదన ను ప్రభుత్వ అధికారులు అయినా తమరు అలాగే కొనసాగిస్తారా అక్రమాలను నిలుపుదల చేసి గ్రామ పంచాయితీకి ఆదాయవనులుగా మారుస్తారా వీటిపై మీరు చర్యలు తీసుకొని గొర్రెల నుండి ఆదాయం వచ్చే డబ్బులను గ్రామపంచాయతీకి వచ్చేటట్లు చూడాలని కోరారు. పంచాయితీ కి ఆదాయం లేక సిబ్బందికి మూడు నాలుగు నెలలు అవుతున్న జీతాలు ఇవ్వని పరిస్థితి ఉన్నది. వచ్చే ఆదాయాన్ని నాయకులు పంచుకుంటే సిబ్బందికి జీతాలు ఎలా మరి వారితో పరిశుభ్రం చేయించుకుంటారు వారి జీతాలు అడిగితే డబ్బులు లేవు అంటే పశువుల సంత నుండి వచ్చే ఆదాయం వస్తే పంచాయితీ ఆదాయం పెరుగుతుందని అధికారులు స్పందించి గొర్రెల సంత మార్కెట్ పంచాయితీకి అప్పగించాలని సిపిఐ నాయకులు. రైతు సంఘం నాయకులు తహసిల్దార్ ప్రతాప్ రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు. మండల చేనేత నాయకులు బండారు రాఘవ. రసూల్. వెంకట్రాముడు యాదవ్. గరిడీ శివన్న. శివ శంకర్. తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ ప్రతాప్ రెడ్డికి వినపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

# కోడి మల్లేశ్వర స్వామి కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ

**రోళ్ల, నవంబర్ 10 :**
కాకి పంచాయతీ పరిధిలోని శ్రీ కోడి మల్లేశ్వర స్వామి దేవస్థానం దగ్గర వంటగది, అతిథి గృహంతోపాటు కమ్యూనిటీ భవనం నిర్మాణానికి సోమవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు భూమి పూజ చేసారు. నిర్మాణ పనులు త్వరితగతినా పూర్తి చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి,మండల పార్టీ కన్వీనర్ జి కె ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసి డైరెక్టర్ రామక్రిష్ణ, మాజీ క్లస్టర్ ఇంచార్జ్ భరత్,మాజీ ఎంపీపీ క్రిష్ణప్ప, టి ఎన్ టి యూ సి జిల్లా ఉపాధ్యక్షులు మూర్తి, యూనిట్ ఇంచార్జ్ వెంకటేష్, యువ నాయకులు ఆనంద్, మంజునాథ్,రాజు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్బంగా అతిథులకు గ్రామస్థులు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.


భూమి పూజ చేస్తున్న టిడిపి నాయకులు


టిడిపి నాయకులను సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

# వైకాపా నిరసన పోస్టర్లు విడుదల
## సమన్వయకర్త ఈరలకప్ప..

**అమరాపురం, నవంబర్ 10:**
మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఈనెల 12న మడకశిరలో నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ సీ.పీ. సమన్వయకర్త ఈరల కప్ప పిలుపునిచ్చారు. అమరాపురం వైయస్సార్ సర్కిల్లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మెడికల్ కళాశాల వ్యతిరేక ప్రైవేటీకరణ వ్యతిరేక పోస్టర్లను విడుదల చేశారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘం నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, ఎంపీపీ ఈరన్న ,వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, ఎంపీటీసీ నారాయణప్ప, నాగభూషణ్, మాజీ డైరెక్టర్ వీర కేతరాయ, పంచాయతీ కన్వీనర్ జోగేంద్ర,ఆటో తిప్పయ్య, మాజీ సర్పంచ్ ప్రసాద్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రామమూర్తి, సురేష్, యువ నాయకులు చంద్రశేఖర్ యాదవ్, మల్లికార్జున, నరసింహ, దేవరాజు తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


వై ఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు


పోస్టర్ విడుదల చేస్తున్న నియోజకవర్గ వైయస్సార్ సిపి సమన్వయకర్త ఈర లక్కప్ప, నాయకులు కార్యకర్తలు

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమం
## కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ..

**తనకల్లు, నవంబర్ 10:**
తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ మల్లీ పల్లి గ్రామాలలో వైకాపా కదిరి సమన్వయకర్త మక్బూల్ భాష ఆదేశాల మేరకు ఆ పార్టీ మండల కన్వీనర్అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై గ్రామ గ్రామాన పేద విద్యార్థులకు జరగబోయే నష్టాన్ని గ్రామాల్లో రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో ప్రజలతో సంతకా లు సేకరించి అధికార ప్రభుత్వానికి కళ్ళు తెరిపించేలా తెలియచేయాలని ఈ రచ్చబండ కార్యక్రమం చేపట్టా ఉన్నారు ఈ కార్యక్రమంలో దేశాయ్ సంజీవరెడ్డి, కడపల మాధవరెడ్డి ,మల్లీ పల్లి మాధవరెడ్డి,కడపల హేమశేకర్ రెడ్డి, జై రమణ ఆర్ గంగిరెడ్డి ,ముస్తఫా, కొండయ్య, లక్ష్మీపాతి జె బయన్న కే వేణుగోపాల్ కే రామ్మోహన్ ఎన్ కిష్టప్ప జై నాగరాజు జేఎస్ రమణప్ప లక్ష్మిరెడ్డి,బయరెడ్డి , మాధవరెడ్డి ,ప్రకాష్ ,హరినాథ్, బాబ్జాన్, తిరుపాలు జయ రామచంద్ర జయ వెంకటరమణలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.


కోటి సంతకాలు పేకరిస్తున్న వైకాపా నాయకులు కార్యకర్తలు


కోటి సంతకాలు పేకరిస్తున్న వైకాపా నాయకులు కార్యకర్తలు

# ఘనంగా పాలు పోసే పండుగ వేడుకలు

**రోళ్ల, నవంబర్ 10 :**
మండల్ పరిధిలోని రోళ్ల గొల్లహట్టి గ్రామంలో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి బాలకృష్ణ,ఈరప్ప స్వామి త్రిమూర్తుల స్వామికి సోమవారం పాలు పోసే పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడాఈ వేడుకలను రెండు రోజులు నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. మొదటి రోజైన దీపారాధన పాలు పోసి వేడుకలు నిర్వహించారు రెండవ రోజు స్వామివారి ఊరేగింపు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా సోమవారం తెల్లవారుజామున నుండి ఆలయంలో స్వామివారికి పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరణ చేసి స్వామివారి కి మహిళల్లో ప్రతిశుద్ధలతో జ్యోతులను ఆలయంచుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం ఆవు, గొర్రె, దూడ పాలను భక్తిశ్రద్ధలతో స్వామివారి ముందు ఏర్పాటు చేసిన తగుదానంలో పాలుపోసారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జి కె ఈరన్న పాల్గొన్నారు. ఈ పండుగ వేడుకలు సందర్భంగా భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా మంగళవారం12 గంటల నుంచి 1 గంట వరకు మొక్కుబడులు ఉన్న భక్తులు తలనీల స్థానాలు ఆచరించి స్వామివారి తమ మొక్కులను అర్పిస్తారు. సాయంత్రమ%శీ% 5 గంటల నుండి 10 గంటల వరకు భక్తులకు అన్న సంతర్పణ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం రాత్రి త్రిమూర్తులను పుష్పాలంకరణ చేసి భక్తుల నడుమ స్వామి వార్లను పురవీధుల గుండా ఊరేగించనున్నారు.


పాలు పోస్తున్న దృశ్యం


దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# కసాపురంలో ఘనంగా కనకదాస జయంతి వేడుకలు

## భక్త కనకదాస జయంతి కురుబల ఐక్యతకు స్ఫూర్తి.. కురుబల ఐక్యత భక్త కనకదాస ఘనత..

**అగళి,నవంబర్ 10:**
కురబ కులస్తులకు ఆరాధ్య దైవం భక్త కనకదాసు అని పలువురు వక్తలు పేర్కొన్నారు.అగళి మండలం కసాపురం గ్రామంలో భక్త కనకదాస జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కనకదాస జయంతిని పురస్కరించుకొని కురుబ కుల సోదర సోదరీ మణులు రాజకీయాలకు అతీతంగా ఏకమై ఐక్యతతో జ్యోతుల హారతితో ఊరేగింపుగా వెళ్లి భక్త కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి కురుబ సోదరులు, నాయకులు కనకదాసు జయంతిని జయంతిని జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి తమఆనందాన్ని పంచుకున్నారు.అనంతరం మండలంలోని కసాపురం కురుబ కులస్తులు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో కనకదాసు గొప్పతనాన్ని చాటే నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కురుబ నాయకులుమాట్లాడుతూ కురుబ సమాజానికి కనకదాస ఆరాధ్య దైవమని పేర్కొన్నారు.కనకదాస కేవలం కవి మాత్రమే కాదని,ఆయన ఒక గొప్ప సామాజిక తత్వవేత్త అని కొనియాడారు. ఆయన తన కీర్తనలు,రచనల ద్వారా సమాజం లో నెలకొన్న అసమానతలు, కుల వివక్ష వంటి రుగ్మతలపై గొప్ప సందేశాలు అందించారని తెలిపారు.కులమెందులో వంటి తన కీర్తనల ద్వారా కులమత భేదాలను చెరిపి వేసేందుకు కృషి చేశారని,ఆయన బోధనలు నేటికీ ఆదర్శనీయమని ఉద్ఘాటించారు.ఐక్యతతోనే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమని కనకదాస నిరూపించారని అన్నారు,ఈ జయంతి సందర్భంగా కురుబలందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో కురుబ సంఘాల నాయకులు, సభ్యులు, నాయకులు ఫర్టిలైజర్ వ్యాపారి శ్రీనివాస్ శివన్న మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కనకదాస జయంతి సందర్భంగా కసాపురం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం లో పలువురు కురుబ సంఘం నాయకులతో పాటు కసాపురం గ్రామ కురుబ కులస్తులు మహిళలు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


హారతులు పట్టిన మహిళలు


ఊరేగింపులో పాల్గొన్న సోదర సోదరీమణులు

# ఘనంగా కార్తీకమాస దీపోత్సవం

**అమరాపురం, నవంబర్ 10:**
మండల పరిధిలో తమడేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శివ చిత్రలింగేశ్వర స్వామి, శ్రీ ఎత్తప్ప స్వామి, శ్రీ జుంజప్ప స్వామి దేవాలయము నందు సోమవారం తెల్లవారుజామున బ్రాహ్మిని ముహూర్తము నందు శివలింగం, నంది విగ్రహం నాగర పూజలు, రుద్రాభిషేకం, హెూమం ,నవగ్రహ పూజ, గణ హెూమం, మృత్యుంజయ హెూమం, జయాధి హెూమం, పూర్ణాహుతి వైభవంగా వేద పండితులచే పూజలు చేసి ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమాలు శ్రీ కృష్ణ సేవా సమితి అన్నదమ్ములు 12 కైవాడస్తులు గ్రామస్తులు భక్తాదులు చే నిర్వహించారు. కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి ప్రతిష్టాపన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ జుంజప్ప స్వామిని శివలింగప్ప యాదవ్ ఊరేగింపుగా శ్రీ శివ చిత్రలింగేశ్వర స్వామి దేవాలయానికి డప్పు వాయిద్యాలతో తీసుకుని వచ్చారు. మొక్కుబడులు తీర్చుకున్నారు. అర్చకులు మహా మంగళహారతి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు. శ్రీ శివ చిత్ర లింగేశ్వర స్వామి, శ్రీ ఎత్తప్ప స్వామి శ్రీ జుంజప్ప స్వామి వారికి మహిళలు కార్తీక మాస దీపోత్సవం సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించి తమ మొక్కుబడును తీర్చుకున్నారు. వచ్చిన భక్తాదులకు అన్నదానం నిర్వహించారు.


శ్రీ శివచిత్రలింగేశ్వర స్వామి శ్రీ ఎత్తప్ప స్వామి దేవస్థానం పూలతో అలంకరణ


శివలింగప్ప యాదవ్ శ్రీ జుంజప్ప స్వామిని ఊరేగింపుగా తీసుకువస్తున్న దృశ్యం

# జడే శంకరేశ్వర స్వామి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు

## శివనామ స్మరణతో మారుమోగిన ఆలయం..

**అగళి, నవంబర్ 10:**
మండల కేంద్రంలోని చోళ రాజుల కాలం నాటి పురాతన శ్రీ జడే శంకరేశ్వర స్వామి ఆలయంలో హరహర మహాదేవ శంభో శంకరా అనే శివనామ స్మరణతో శంకరేశ్వర స్వామి ఆలయం మారుమ్రోగింది.మూడవ కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని వేకువజాము నుంచే ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం ఆరు గంటల నుంచే స్వామి వారికి అభిషేకాలు, రంగురంగుల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి మహా నైవేద్యం సమర్పించి అర్చనలు విశేష పూజలు నిర్వహించారు.ప్రత్యేక అలంకరణలో శ్రీ జడే శంకరేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి,దామోదర నోములు నోచుకున్నారు. భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేసి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.


శంకరేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు


ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న శంకరేశ్వర


ఆముదంలో పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్న అధికారులు

# ఆముదంలో పంటకోత ప్రయోగాలు

**బత్తలపల్లి, నవంబర్ 10 :**
మండలంలో ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన ఆముదం పంటలో పంటకోత ప్రయోగాలను సోమవారం మండల సహాయ గణాంకాధికారి డాక్టర్ కెఎస్. లక్ష్మీనరసింహశర్మ,వీఏఏ చిగిచెర్ల నాగార్జున నిర్వహించారు. మండలంలోని ఓబుళాపురం గ్రామంలో సర్వే నెంబర్ 6-2ఎలో హరిజన పెద్ద గంగమ్మ పొలంలో 10-10 మీటర్లు కొలతలో నిర్వహించగా దిగుబడి రెండు కేజీల 240 గ్రాములు దిగుబడి, సర్వే నెంబర్ 63-3బి లో ఎం.సంజీవు పొలంలో ప్రయోగాలను నిర్వహించగా నాలుగు కేజీల 510 గ్రాములు దిగుబడి వచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రాజశేఖర్,విఏఏ నారాయణస్వామి, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ అదికారులు చాంద్ భాష, మహేష్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఓంకారేశ్వరునికి భస్మాభిషేకం
## పరవశించిన భక్తులు

**బత్తలపల్లి, నవంబర్ 10:**
పరమ పవిత్రమైన కార్తీక మాసంలో శివనామస్మరణతో బత్తలపల్లి శ్రీ లలితా త్రిపుర సుందరి సమేత ఓంకారేశ్వర స్వామి ఆలయం వచ్చిన భక్తులు పరవశించిపోయారు. మూడవ సోమవారం రోజున శివ తేజస్సు ఉట్టిపడేలా భస్మాభిషేకం మహెూత్సవం కన్నుల పండుగలా నిర్వహించారు. ఆలయ శాశ్వత ధర్మకర్త కోటి సూర్య ప్రకాష్ బాబు, కోటి సుధ ఆధ్వర్యంలో ?ప్రధాన అర్చకులు కేశవస్వామి ప్రత్యేక పూజలతో స్వామివారి మూలవిరాట్‌కు భస్మాభిషేకం చేసి, శివభక్తులను తన్మయత్వంలో ముంచెత్తారు. కార్తీక మాసం ప్రాధాన్యతను వివరిస్తూ, ఈ పూజలు అంగరంగ వైభవంగా, నైవేద్య ప్రసాదాలతో జరుగుతున్నాయని ఆలయ శాశ్వత ధర్మకర్త తెలిపారు. భస్మాభిషేకం అనంతరం ఆకాశదీపం వెలిగించడం, మహిళలు ఆలయం వద్ద, మండలంలోని గ్రామాల్లో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో శ్రీ లలితా త్రిపుర సుందరీ సమేత ఓంకారేశ్వరుడు

# ఘనంగా శ్రీ స్వారమ్మ దేవికి కార్తీక మాస పూజలు

**అమరాపురం, నవంబర్ 10:**
అమరాపురం మండలానికి సరిహద్దు ప్రాంతంలో కర్ణాటక పావగడ నియోజకవర్గం మద్దెవు పరిధి కరేకేతకనహళ్లి గ్రామంలో వెలసిన శ్రీ స్వారమ్మ దీనికి సోమవారం భక్తాదులు కార్తీక మాసం సందర్భంగా శ్రీ సారమ్మ దేవికి అభిషేకం, కుంకుమార్చన, తమలపాకు పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ,భక్తులు తెచ్చిన వివిధ పూలగుచ్చాలతో అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరణ అర్చకులు మధు స్వామి చే విశేష పూజలను .. అమ్మవారికి కార్తీక మాస ప్రత్యేక పూజలను బసవనపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి అనసూయమ్మ ఎం. రామచంద్రప్ప,ధనస్సు, రచన కుటుంబ సభ్యులు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలను వినియోగించారు. వచ్చిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు.




శ్రీ స్వారమ్మ దేవికి పూలతో అలంకరణ భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం



## తండ్రీ కొడుకులు పోటాపోటీగా డ్యాన్సులు

ఒకప్పుడు హీరోల మధ్య పోటీ ఉండేది. ఒక హీరో చేసిన కథ, పాట,,÷ట్ హిట్టయితే అలాంటిదే తమ హీరో కూడా చేయాలని అభిమానులు కోరుకునేవారు. అందుకు తగ్గట్టే హీరోలు, దర్శకులు ఆయా సన్నివేశాలను డిజైన్ చేసుకునేవారు. ఇప్పుడు సొంతవారి నుంచే పోటీ ఎదురవుతోంది. అటు చిరంజీవి , ఇటు రామ్‌చరణ్ తమ కొత్త చిత్రాల్లోని పాటలతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. పోటీ మాట ఎలా ఉన్నా, మెగా అభిమానులు మాత్రం ఆనందంలో తేలియాడుతున్నారు.అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రచారంలో భాగంగా విడుదల చేసిన 'మీసాల పిల్ల సాంగ్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, ఉదిత్ నారాయణ్ గాత్రానికి చిరంజీవి గ్రేస్ తోడవడంతో ఈ పాట ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది. సాంగ్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేయడంలో చిరంజీవి ఆయనకు ఆయనే సాటి. తెరపై ఆ గ్రేస్ చిరులో మాత్రమే చూడగలం. తండ్రి బాటలోనే పయనిస్తూ అదరగొడుతున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడి గా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. జాన్వీకపూర్ కథానాయిక. ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి 'చికిరి.. చికిరి' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇందులో చరణ్ వేసిన స్టెప్ సోషల్‌మీడియాను ఊపే స్తోంది. చిన్నా, పెద్దా వయసుతో సంబంధం లేకుండా దీన్ని రీక్రియేట్ చేసి, పంచుకుంటున్నారు. అతి తక్కువ సమయంలోనే ఈ పాట 50 మిలియన్ వ్యూస్‌ను సొంతం చేసుకోవడం గమనార్హం. వచ్చే ఏడాది మార్చి 27న 'పెద్ది ప్రేక్షకుల ముందుకురానుంది......................................................

## ప్రేమంటే మూవీ ...

ప్రియదర్శి, ఆనంది జంటగా తెరకెక్కిన చిత్రం 'ప్రేమంటే' శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బేనర్‌పై పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. రానా దగ్గుబాటి సమర్పిస్తున్నారు. ఈనెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి పెళ్లి పాట 'పెళ్లి షురూ'ను హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా విడుదల చేశారు.వివాహ వేడుకల ఉత్సాహాన్ని, సంబరాన్ని తెలిపేలా ఉన్న ఈ పాటను శ్రీమణి రాశారు. దీపక్ బ్లూ, శ్రేయా ఘోషల్ ఆలపించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. ఈ పాట నూతన జంట భావోద్వేగాలను అందంగా ఆవిష్కరిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి ఎడిటర్: రాఘవేంద్ర తిరుణ్, సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి.




## మీ ఆతిథ్యం అదుర్స్.. ప్రభాస్‌కు మాన్వీ కితాబు



మీ ఆతిథ్యం అదుర్స్..ప్రభాస్‌కు ఇమాన్వీ కితాబు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే.

ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.





## రవితేజ సినిమా పోస్టర్

రవితేజ కొత్త సినిమా పోస్టర్ ఔట్

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్76 తెరకెక్కుతున్నసంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి భారీగా ఈ సినిమాను ప్లాన్ చేసారు. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి 'భర్త మహాశయులారా' టైటిల్ అనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే సోమవారం ఈ సినిమా టైటిల్ విడుదల చేయడానికి టైం ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ లోపే టైటిల్ సగం చెప్పి చెప్పకుండా పోస్టర్స్ లీక్ చేసారు. టైటిల్ చూస్తే.. మొత్తానికి 'భర్త మహాశయులారా' టైటిల్నే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఓ పాట కోసం ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న అదిరిపోయే డ్యాన్స్ నంబర్ చిత్రీకరిస్తున్నారు. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

## రాజాసాబ్ పై భారీ అంచనాలు

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న హారర్-కామెడీ ది రాజా సాబ్ చిత్రం పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ ఎప్పుడు వస్తుందన్న దానిపై అభిమానుల మధ్య పెద్ద చర్చ జరుగుతోంది. దీనిపై చివరికి నిర్మాత ఎస్‌కేఎన్ స్పందించి క్లారిటీ ఇచ్చారు. ఎస్‌కేఎన్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఫస్ట్ సింగిల్ విడుదలలో ఆలస్యం రావడానికి కారణం ఉత్తర భారత, తెలుగు మార్కెటింగ్ టీమ్‌ల మధ్య చర్చలు అని చెప్పారు. మొదటగా 'రెబెల్ సాబ్' అనే ఎనర్జిటిక్ సాంగ్‌ను ముందుగా విడుదల చేయాలని అనుకున్నా, ఉత్తర భారత పంపిణీ దారులు మాత్రం ముందుగా మెలోడి సాంగ్ రిలీజ్ చేయాలని సూచించారని తెలిపారు. ఈ భిన్నాభి ప్రాయాల వల్లే చిన్న ఆలస్యం జరిగిందని అన్నారు.దక్షిణ భారత మార్కెట్లో సాధారణంగా లిరికల్ వీడియోలు మాత్రమే రిలీజ్ చేసి, పూర్తి సాంగ్ వీడియోలను థియేటర్స్‌లో చూపిస్తారని, కానీ ఉత్తర భారత మార్కెట్లో మాత్రం పూర్తి వీడియో సాంగ్స్ ముందుగానే విడుదల చేస్తారని ఎస్‌కేఎన్ వివరించారు. ఇందుకే ఆలస్యం జరిగుతుందని తెలియజేశారు. 'ది రాజా సాబ్'లో ఐటెమ్ సాంగ్ ఉండదని, అయితే ఒక పాపులర్ హిందీ సాంగ్‌ను రీమిక్స్ వెర్షన్‌గా తీస్తున్నామని నిర్మాత తెలిపారు. ప్రతి సాంగ్ రిలీజ్ మధ్య 10-14 రోజుల గ్యాప్ ఇస్తారని, ఇలా చేయడం వల్ల ప్రేక్షకులు ప్రతి సాంగ్‌ను మంచి మ్యూజిక్ అనుభవంతో ఆస్వాదించగలరని చెప్పారు. ఎస్‌కేఎన్ ప్రకారం, ఫస్ట్ సింగిల్ నవంబర్ మూడో లేదా నాలుగో వారంలో విడుదల కానుంది. ఆ తర్వాత సినిమా ప్రమోషన్లు డిసెంబర్ చివరి వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో 'ది రాజా సాబ్' నువచ్చే జనవరి 9న, సంక్రాంతి సీజన్‌లో గ్రాండ్‌గా రిలీజ్ చేయడానికి టీమ్ సన్నాహాలు చేస్తోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. మొత్తానికి, 'ది రాజా సాబ్' ఫస్ట్ సింగిల్‌పై ఉన్న ఆసక్తి మరింత పెరిగింది. నిర్మాత ఎస్‌కేఎన్ ఇచ్చిన తాజా అప్‌డేట్‌తో అభిమానులు ఊరట చెందారు. మెలోడి సాంగ్ రూపంలో రాబోయే ఈ ఫస్ట్ సింగిల్, ప్రభాస్ మ్యూజిక్ జర్నీకి కొత్త ఛాప్టర్‌గా నిలిచే అవకాశముంది.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD .. PRGI No- APTEL/25/A2739, Cell- 9963496956, 7382712780.